జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | గురువారం 2 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- జగన్ ఓటమితో ఏపీకి స్వాతంత్ర్యం వచ్చింది..
- పని చేయకపోతే ప్రజల ముందే నిలబెడతా.. సీఎం వార్నింగ్
- కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం
- 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడి
- ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం
- "మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నాం
- ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నా
- అందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చా
- దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి



విజయనగరం

జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం చేపట్టామని తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును కూడా గత పాలకులు ఆలస్యం చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయని... ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సంక్షేమం ఇవ్వడమే - మిగతా 3లో



# రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

- ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాం
- దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయి
- భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తాం

దిల్లీ

రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో - మిగతా 3లో



## మావోయిస్టుల కుట్ర భగ్నం
# భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

- కొరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది
- మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం

# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు..
- విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నాం
- ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుతుంది
- సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగింది







# చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర రాష్ట్రానికి ఎల్లప్పుడూ ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని దేవుణ్ణి కోరుతూ దీవెనలు అందిస్తున్న వృద్ధులు వితంతువులు వికలాంగులు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాయచోటి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పెన్షన్ల విషయంలో పూర్తిగా మోసం చేశారని చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన ప్రకారంగా మాట తప్పకుండా మడమ తిప్పకుండా వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు దీర్ఘకాల మంచం పై ఉన్న వ్యాధిగ్రస్తులకు 15000 రూపాయలు పెన్షన్లు అందిస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో... బుధవారం నాడు వీరభద్ర స్వామి దేవాలయం వీధి మార్కెట్ వీధి నందు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి గాజుల ఖాదర్ బాషా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారిని సూపర్ బాబు అని కొనియాడుతున్నారని చెప్పింది చేసే సత్తా గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని ప్రతి ఒక్కరి నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే అని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలు. పెన్షన్ల కార్యక్రమం. అన్న క్యాంటీన్లు . అన్నదాత సుఖీభవ. 16347 అధ్యాపకుల పోస్టులు భర్తీ . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. దీపం పథకం కింద ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు. చెప్పినవన్నీ హామీలు అమలు చేసి. చెప్పనవి కూడా ప్రజలు సంతోషంగా ఉండాలని వారికి అన్ని విధాలుగా ఆదుకుంటూ వారి కష్టాల్లో పాలు పంచుకుంటూ వెళుతున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని తెలిపారు. గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాయచోటి నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయనిధి కింద దాదాపుగా ఇప్పటికే ఐదు కోట్ల పైచిలుకు చెక్కులను వివిధ అనారోగ్య కారణాలతో కార్పొరేట్ ఆసుపత్రులలో చూపించుకుని వైద్యం కొరకు డబ్బులు లేక వడ్డీలు తెచ్చుకొని చూపించుకున్న వారికి రాయచోటి చాలా వెనుకబడిన ప్రాంతమని రాయచోటిలో పేదలు చాలామంది ఉన్నారని ముఖ్యమంత్రి గారికి తెలియజేసి రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గంలో లేని విధంగా పెద్ద మొత్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అనారోగ్యంగా ఉన్న లబ్ధిదారులకు అందించిన ఘనత మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు. కొత్తగా




ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు మంత్రి నారా లోకేష్ బాబు గారికి వారి గుండెల్లో నుండి వారి కుటుంబమంతా దీవెనలు అందిస్తున్నారని ఇంత పెద్ద ఎత్తున 16,347 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం ఇది ఒక చరిత్రత్మక విషయమని తెలిపారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా కూడా ఇది ఒక మంచి ప్రభుత్వమని ప్రజల ప్రభుత్వమని గత ప్రభుత్వం ప్రజలను హింసించి దౌర్జన్యంతో పాలన సాగించిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంజి మరియు రోఫా హైదర్ అమీర్ పెంచలయ్య శీను అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## 13 డివిజన్లో కమిషనర్ చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ...



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు నగరంలోని 13వ డివిజన్లో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్ , 13 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాయల తిరుపతి తో కలసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ 13వ డివిజన్లోని పలు పార్కులను సందర్శించి, పార్కులలో జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 13వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాయలు తిరుపతి మాట్లాడుతూ. 13 డివిజన్ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు 13వ డివిజన్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ వైఓ నందన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతినెల ఒకటి రెండు తేదీలలో సమయానికి పెన్షన్లు అందిస్తున్నందుకు ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో 13వ డివిజన్ ఇంచార్జ్ కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, బాన అశ్విన్ కుమార్, పేనేటి భాస్కర్, ఇంగిలేల అముల్ రాజ్, కూరపాటి హరీష్, తుమ్మ బాలయ్య, అఖిల్, పురపాలక సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాల గురించి జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలిసేలా అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి.

సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెనుమంట్ర మండలం ఆలమూరు సచివాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను, పనిముట్లను, జీఎస్టీ తగ్గింపునకు ముందు ధరలు, తగ్గించిన తరువాత ధరల వ్యత్యాసాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు అమలులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులందరూ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గింపు తదుపరి ఏయే వస్తువులకు ఎంత మేర ధరలు తగ్గాయి, ఎంత మేరకు ఆదా జరుగుతుందని ఇంటింటా ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 3 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్, వ్యవసాయ, వైద్య, ఇన్సూరెన్స్, తదితర రంగాలకు చెందిన ధరలు తగ్గాయి అన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ



సంస్కరణల వల్ల ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఇంటింటి ప్రచారంలో కరపత్రాల పంపిణీ తో పాటు ర్యాలీలు, ఎగ్జిబిషన్స్,వర్క్ షాపులు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా వ్యవసాయ, ఆక్వా , ఇన్సూరెన్స్, మందులు, పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి తదితర వస్తువులు ధరలు బాగా తగ్గాయన్నారు. దీనివల్ల సామాన్యులకు ఆర్థికంగా ఎంతో లాభం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ఏ మేరకు ప్రజలకు మేలు జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు



సమర్థవంతంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈనెల 9వ తేదీ నుండి ప్రతి పల్లె లో జిఎస్టి తగ్గింపు ద్వారా లభించే ప్రయోజనాలపై ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేయబడతామన్నారు. అనంతరం ఆలమూరు సచివాలయం నుండి మార్టేరు సెంటర్ వరకు ట్రాక్టర్ ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. మార్టేరు సెంటర్ వరకు జోరున వాన కురుస్తున్న ట్రాక్టర్ జోరు వానలో ర్యాలీ నిర్వహించారు.దారి పొడవునా మహిళలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరుకు పూల దండలు వేసి ర్యాలీని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.వి శ్రీనివాసరావు, తహాసిల్దార్ వై రవికుమార్, గ్రామ సర్పంచ్ ఎం.వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు, తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి





**రాయచోటి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కనుబిల్లిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం లో కలిశారు.ఇటీవల నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్‌గా, ధీరజ్ కనుబిల్లి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో కలిసే అవకాశం లేకపోవడంతో, సమావేశాలు ముగిసిన తర్వాత ఎమ్మెల్యే జిల్లా కేంద్రానికి వెళ్లి వారితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై కలెక్టర్‌తో చర్చించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందని పక్షంలో వారిని గుర్తించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

## విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** విజయదశమి పండుగ దుర్మార్గంపై ధర్మం సాధించిన మహావిజయానికి ప్రతీకగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దసరా పండుగ శక్తి స్వరూపిణి దుర్గాదేవి మహిషాసురునిపై సాధించిన మహావిజయాన్ని స్మరించుకుంటూ ప్రజలలో ధైర్యం, విశ్వాసం, విజయ సంకల్పాన్ని బలపరచే పర్వదినమన్నారు.లోకమాత ఆదిపరాశక్తి మహిషాసురుని సంహరించిన రోజే విజయదశమి. అది ఒక పురాణగాధ మాత్రమే కాదని, అది సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే సందేశమన్నారు. దుష్టశక్తులపై శక్తి స్వరూపిణి విజయాన్ని సాధించినట్టే, ఈ రోజు ప్రతి వ్యక్తి తన జీవితంలో ఎదురయ్యే చెడు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని, విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవాలని కోరారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు, ప్రజలు సుభిక్షంగా జీవించాలని, ఈ విజయ దశమి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, శాంతి, కొత్త వెలుగులును నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్


రామాపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**రామాపురం, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్ప నాయిని చెరువు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి మొక్కలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిడి డ్వామా వెంకటరత్నం ను మామిడి మొక్కలు ఎప్పుడు, నాటారు నాటడానికి ఎంతమంది పని వాళ్ళను వినియోగించారు, ఎన్ని పని దినాలు పట్టింది వంటి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం రామాపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషంట్ గా ఉన్న వ్యక్తితో ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సపై పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీనరసయ్యకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు..

ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు ఆకర్షించారు.కావలి నియోజకవర్గం ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం,ఆదర్మం మీద ధర్మం, అజ్ఞానం మీద జ్ఞానం, చెడుపై మంచి సాధించే విజయానికి సంకేతమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై అమ్మ దయ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం, ధర్మం, నిజాయితీ, మానవత్వం ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆయన అన్నారు. ప్రతి ఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం,ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి కొదవలేదు అభివృద్ధికి అడ్డులేదు .

స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**చిన్నమండెం అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు

## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

రాబోవు రోజుల్లో మిథున్ రెడ్డి పెద్ద శిక్ష అనుభవిస్తారు

రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్రంలో గతంలో తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అని పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి లిక్కర్ కేసులో ఆయన కు కేవలం బెయిల్ మాత్రమే వచ్చింది అని రాబోవు రోజుల్లో పెద్ద శిక్ష అనుభవిస్తారు అని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. బుధవారం రాత్రి ఆయన స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలల నుంచి జరుగుతున్న పరిణామాల గురించి మీకందరికీ చెప్పాల్సిన అవసరం లేదని,అందరికీ తెలిసిన విషయమేనన్నారు.ముఖ్యంగా గడిచిన ఐదు సంవత్సరాల్లో సుమారుగా 30 వేల మంది ప్రాణాలు బలిగొన్న అక్రమ మద్యం కేసులో అరెస్టయి 70 రోజులు జైల్లో ఊచలు లెక్కపెట్టి బెయిల్ పైన బయటకు వచ్చిన ప్రస్తుత రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి గురించి నేను చెప్తున్నానన్నారు.లిక్కర్ కేసులో ఈరోజు ఎక్కడ మిథున్ రెడ్డికి సంబంధం లేదని వైట్ పేపర్ ఇవ్వలేదన్నారు.ముఖ్యంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి,అలాగే అయన తండ్రి ప్రభుత్వంలో మీరు ఏ విధమైన తప్పులు చేయకపోతే ఈరోజు ఈ దౌర్భాగ్యం మీకు ఎలా పట్టిందని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా వ్యవహరించి యావత్ ఆంధ్ర రాష్ట్రంలో మద్యం సిండికేట్ అంటే మద్యం వ్యాపారస్తులు తయారు చేసే డిక్షనరీస్ ను మీ ఆధీనంలో పెట్టుకొని మల్టీ నేషనల్ కంపెనీ బెదిరించి,ఈ రాష్ట్రాన్ని దాటించి మీరే తప్పుడు పత్రాలతో తప్పుడు కంపెనీ సృష్టించి నాసిరక మద్యాన్ని తయారుచేసి రాష్ట్రంలో ఉన్న లక్షలాది కుటుంబాల్లో విషాదం మిగిల్చింది మీ కుటుంబం కాదా నేను అడుగుతున్నానన్నారు. మద్యం విషయంలో మీరు న్యాయపరంగా వ్యవహరించారో చెప్పాలిన్నారు.మీ కంపెనీలో తయారైన మద్యం తాగి వేలాది మంది మరణించారని చెప్పడం జరిగిందంటే ఒకసారి ఆ కాలంలో అన్యాయం ఎంత జరిగిందో మీ అందరికి తెలుసు అన్నారు.లిక్కర్ కేసులో మీ బినామీ రాజ్ కసిరెడ్డి అనుకోండి,ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో రేడ్లు మీ బినామీ రెడ్లు ఈ రోజు జైల్లో ఊచలు లెక్కబెడుతున్నా కూడా ఎక్కడ నీ కళ్ళల్లో గాని,నీ మనసులో గాని ఎక్కడ పశ్చాత్తాపం కనబడడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పైన నిందలు వేస్తామంటే మేము చూస్తూ ఊరుకోమన్నారు. ఈ ప్రభుత్వంలో ఏర్పాటైన సుమారు 20 నుండి 22 కంపెనీల ద్వారా మీకు ముడుపులు చెల్లింపబడ్డాయా లేదా అని సూటిగా ప్రశ్నించారు.ఇలా మీరు చేసిన అక్రమాలను అడ్డు పెట్టుకొని భారతదేశంలోనే ఎన్నో ఇంటర్నేషనల్ ప్లాంట్ కంపెనీలు గత 30 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో మద్యం వ్యాపారం చేస్తూ ఉంటే అలాంటి కంపెనీలు అన్నీ మీకు పుడుపులు చెల్లించలేక సరసమైన మద్యం ఇక్కడ రాష్ట్రాన్ని విడిచిపెట్టి పోతే మీరు మీ సొంత కంపెనీ ద్వారా ఇక్కడ కంపెనీలు అప్పటికప్పుడే సృష్టించి మద్యం అమ్మడం జరిగిందన్నారు. మిథున్ రెడ్డి ప్రస్తుతం కేవలం బెయిల్ పైన మాత్రమే వచ్చారు అని ,రాబోయే రోజులలో మిధున్ రెడ్డి కిపెద్ద శిక్ష అనుభవిస్తారన్నా రు అని హెచ్చరించారు.

## జైలులో నన్ను టెర్రరిస్టులా ట్రీట్ చేశారు

-మొదటిపేజీ తరువాయి

కేసులు పెట్టారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించింది ఏంటి?.. పైశాచిక ఆనందం తప్ప మరేమీ లేదు. నన్ను అరెస్ట్ చేసి నా తల్లిదండ్రులను మానసిన వేదనకు గురి చేశారు. 73 రోజులు.. దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టారు. గౌరవ కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ ఆర్డర్‌లో కోర్టు చెప్పినవన్నీ నిజాలే. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా. చివరిగా ఒకటే చెబుతున్నా.. నేను ఎక్కడా వెనక్కి తగ్గేది లేదు. ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు పక్కన పెట్టి డైవర్షన్ చేస్తున్నారు. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఎప్పుడు తెలుగుదేశం(%ఙా%) పార్టీ అధికారం ఉన్నా.. తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. 2014-2019 మధ్య కూడా నాపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతీసారి.. ఇబ్బందులు పెడుతూనే ఉన్నారు. రకరకాల అక్రమ కేసులు పెట్టి.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. నన్ను జైలులో దారుణంగా చూశారు. ఏదో టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేశారు. ఎవరితో నన్ను మాట్లాడనివ్వలేదు. సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారు, అధికారులు కూడా భయపడే పరిస్థితి ఉండేది. నాతో ఒక్క అధికారి కూడా మాట్లాడలేదు. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు జైలు అధికారులు వసతులు కల్పించలేదు. నన్ను కలిసే వారిపై కూడా నిఘా పెట్టారు. వ్యక్తికి ఉండాల్సిన ప్రాథమిక హక్కులను కూడా ఉల్లంఘించారు' అని చెప్పుకొచ్చారు.

## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. ఢిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది.

**బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శం: రామ్మోహన్ నాయుడు**

దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు. ఆయన సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీశ్, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో బలం కోసం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలను తప్పుపడుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పావులు కదుపుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రాజకీయ హింసలో బలైన ఓ వ్యక్తి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనుకున్న కూటమి ప్రభుత్వానికి శాసనమండలిలో చుక్కెదురు అయ్యింది. ఆ బిల్లును శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంది. ఈ క్రమంలోనే కూటమి పునరాలోచనలో పడింది. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పరిస్థితి ఎదురయింది. శాసనసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. కానీ శాసనమండలిలో మాత్రం తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. ఈ క్రమంలో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లు శాసనమండలిలో ఆమోదానికి నోచుకోలేదు. టిడిపి ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఆ పరిస్థితి ఎదురయింది. దీనిని తీవ్ర అవమానంగా భావించారు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి. ఏకంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆ నిర్ణయం పెండింగ్లో ఉండిపోయింది. అయితే ఇప్పుడు అదే పరిస్థితి టిడిపి కూటమికి ఎదురు కావడంతో.. ఏం చేయాలన్న ఆలోచనలో ఉంది కూటమి ప్రభుత్వం.అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ హింసలో చనిపోయిన వ్యక్తి కుమారుడికి ఉద్యోగం ఇవ్వడంలో తప్పు లేదని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన విషయంలో చర్చ ప్రారంభం అయ్యింది. ఆయన పార్టీ మారే ఉద్దేశంతో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఎప్పుడైతే బిల్లుకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదిపిందో.. అప్పుడే టిడిపి కూటమి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను ఆకర్షించే ప్రయత్నం చేసిందని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ తరహా వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అవుతోంది. ఏసు రత్నం పోలీస్ శాఖలో పనిచేసేవారు. వడ్డెర కులానికి చెందిన ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019లో పోటీ చేశారు. ఓటమి చవి చూడడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఆయన మనసు మారినట్లు సమాచారం.వచ్చే శాసనసభ సమావేశాల నాటికి శాసనమండలిలో టిడిపి కూటమికి స్పష్టమైన ఆధిక్యత లభించేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. మరికొందరు పదవీ విరమణ చేశారు. ఇంకొందరు









# ఆల్మట్టీ ప్రాజెక్టు విస్తరణతో రాయలసీమకు తీవ్ర నష్టం

**అయినా నోరు మెదపని చంద్రబాబు చంద్రబాబు పాలనలో దగాపడ్డ రాయలసీమ సాగునీటి రంగం**

**17 ఏళ్లు సీఎంగా ఉన్నా సాగునీటి రంగంలో సీమకు మొండిచేయి**

**1995లో ఆల్మెట్టీ పెంపు పాపం చంద్రబాబు దే ఫలితంగా రాయలసీమకు నీటి కష్టాలు**

**మరలా మరోసారి ఆల్మెట్టీ విస్తరణ దిశగా కర్ణాటక అదే జరిగితే రాష్ట్రానికి తీవ్ర నీటి గండం**

**రాయలసీమతో పాటు ఎడారిగా మారనున్న కృష్ణా, పల్నాడు, ఒంగోలు అయినా నోరు మెదపని చంద్రబాబు**

**కడపలోని వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**వైఎస్ఆర్ కడప జిల్లా, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కర్ణాటక ప్రభుత్వం మరోసారి ఆల్మట్టీ ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి సిద్ధమవుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం నోరెత్తకపోవడం దారుణమని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గతంలో 1995లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇదే ఆల్మెట్టీ ఎత్తు పెంచడంతో రాయలసీమకు అన్యాయం జరగ్గా.. మరలా మరోసారి ఎత్తు పెంచాలన్న నిర్ణయంతో రాయలసీమతో పాటు పల్నాడు, ఒంగోలు వంటి ప్రాంతాలు ఏడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా సీఎం చంద్రబాబు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడంపై తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళనచేస్తామని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే

### వ్యవస్థలను నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటుకు గురవుతుంది. అన్నిరంగాలను ప్రభుత్వం నాశనం చేస్తుంది. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన చేస్తూ భవిష్యత్ తరాలకు, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారు. అధికారమే పరమావధిగా అనుభవిస్తూ ప్రజల రక్షణ, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేశారు. ఎంతసేపూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అక్రమ అరెస్టులు, ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపితే తప్పుడు కేసులు నమోదు చేస్తూ రాత్రికి రాత్రే అరెస్టులు చేస్తూ కుటుంబాలను వేధిస్తున్నారు. రౌడీమూకలను ఉపయోగించుకుని బెదిరించడంతో పాటు దాడులు కూడా చేయిస్తున్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియకుండా ఈ రకంగా భయాందోళనలకు గురి చేస్తున్నారు. పాలనను పూర్తిగా మర్చిపోయారు. దుర్మార్గంపై ధర్మం గెలుపునకు ప్రతీకకగా దసరా పండగ జరుపుకుంటారు. అదే విధంగా మళ్లీ ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న అధర్మ పాలన, దుష్ట శక్తులకు తగిన గుణపాఠం చెప్పి మంచి రోజులకు నాంది పలకడం ఖాయం.

### రాయలసీమకు నీటి గండం – చంద్రబాబు ద్రోహం

శ్రీశైలం ప్రాజెక్టుపై గాలిమాటలు చెప్పి రాయలసీమను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది. తెలుగుగంగ, గాలేరు నగరి ప్రాజెక్టులపై కనీసం ఆలోచన చేయలేదు. రాయలసీమ ప్రజల మనోభావాలను తెలిసిన వ్యక్తిగా దివంగత నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన హయాంలో పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా, గండికోట, గాలేరునగరి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 2004లో అప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఈ ప్రాజెక్టులు వేటికీ హామీ ఇవ్వలేదు. దీనికి కారణం చంద్రబాబు నాయుడే. ఇది కాకుండా చంద్రబాబు నాయుడు ఆల్మెట్టీ ప్రాజెక్టు రూపంలో మరో తీవ్రమైన ద్రోహం చేశాడు. 1995 నాటికి ఆల్మెట్టీ ప్రాజెక్టు కేవలం 53 టీఎంసీలతో ఉండేది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాతే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. ఎన్డీయే కూటమికి ఆ రోజుల్లో చంద్రబాబే చైర్మన్ గా ఉండగా.. మన ఎంపీలతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తున్న పరిస్థితి ఉంది. ఆ రోజు కర్ణాటక దేవేగౌడ నేతృత్వంలోని ప్రభుత్వం ఆల్మెట్టి ఎత్తును 509 అడుగులు నుంచి 524 పెంచే ప్రయత్నం చేశారు. ఈ వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించకపోవడంతోప్రజలు, ప్రజాసంఘాలు కోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం సరైన వాదనలు వినిపించలేకపోవడంతో సుప్రీం కోర్టు 519 అడుగులకు అనుమతి ఇచ్చింది. దీంతో ప్రాజెక్టు సామర్ధ్యం 123 టీఎంసీలకు పెరిగినంది. ఆ రకంగా చంద్రబాబు హయాంలోనే రాయలసీమకు అన్యాయం జరిగింది. మరలా దురదృష్టం కొద్దీ 2024లో కూడా టీడీపీ ఎంపీలతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. ఇలాంటి సమయంలో ఆల్మెట్టీ డ్యామ్ సామర్ధ్యాన్ని పెంచడానికి మరో రూ.70 వేలు కోట్లు ఖర్చు పెట్టడానికి కర్ణాటక ప్రభుత్వం కేబినెట్ ఆమోదం తీసుకుంది. ఆల్మెట్టీ ఎత్తును 524 ఎత్తుకు పెంచబోతున్నారు. ప్రస్తుతం ఉన్న 123 టీఎంసీల నీటి సామర్ధ్యం ఉన్న ప్రాజెక్టును 279 టీఎంసీలకు పెంచబోతున్నారు. 154 టీఎంసీల పెంచబోయే ప్రాజెక్టు పనులకు టెండర్ల ప్రక్రియ కూడా మొదలైంది. అయినా మాట వరసకి కూడా చంద్రబాబు వ్యతిరేకించడం లేదు. మాట్లాడ్డం లేదు. ఇది దుర్మార్గం కాదా ? అన్యాయం కాదా? కేవలం కృష్ణా జలాల మీదే ఆధారపడి ఉన్న రాయలసీమ భవిష్యత్తులో పూర్తిగానూ, నాగార్జున సాగర్ మీద ఆధారపడి ఉన్న పల్నాడు జిల్లా, కృష్ణా జిల్లా, బాపట్ల, ఒంగోలు జిల్లాలు ఎడారి ప్రాంతాలుగా మిగలడం ఖాయం. కంటిన్యూస్ గా కనీసం 6 నెలలు వరద వస్తే తప్ప నిండే పరిస్థితి లేదు.

### మరోసారి ఆల్మెట్టీ రూపంలో అన్యాయం

గతంలో ఆల్మెట్టీ ప్రాజెక్టును 123 టీంఎంసీల నీటి సామర్ధ్యంతో నింపడమే దుర్మార్గం అనుకుంటే మరలా ఇప్పుడు అదే చంద్రబాబు హయాంలో మరలా 279 టీఎంసీలకు పెంచబోవడం అత్యంత దారుణం. వీటి గురించి పట్టించుకోకుండా బనకచర్ల, సోమశిల అనుసంధానం అని మభ్యపెట్టే మాటలు మాట్లాడుతున్నాడు. నిజానికి ఈ




ప్రాజెక్టుల మీద చంద్రబాబుకు కనీస చిత్తశుద్ధి, ఆలోచన లేదు. ఒకవైపు సుప్రీంకోర్టులో కేసు ఉండగా రూ.83 వేల కోట్లతో బనకచర్ల అని చెబుతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో సరైన వాదన వినిపించకుండా బనకచర్ల క్రాస్ ప్రాజెక్టుకు సరైన ప్రతిపాదనలు కూడా లేకుండా ప్రాజెక్టు కట్టేశామన్నంత బిల్డప్ ఇవ్వడంతో తెలంగాణా ప్రభుత్వం 904 టీఎంసీల కృష్ణా వాటర్ వాడుకునేందుకు జీవో జారీ చేశారు. ఇది ఎలా సాధ్యం? 274 టీఎంసీలు ఆల్మెట్టీ ద్వారా కర్ణాటక ప్రభుత్వం, 904 టీఎంసీలు తెలంగాణా ప్రభుత్వం వాడుకుంటే ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనిమీద ఎందుకు నోరు మెదపడం లేదు? బనకచర్ల డీపీఆర్ కూడా సిద్ధం చేయకుండానే ప్రాజెక్టు పూర్తి చేసినట్లు ప్రచారం చేస్తుంటే తెలంగాణా ప్రభుత్వం తమ పని తాను చేసుకుంటూ పోతుంది. తెలంగాణా, కర్ణాటక రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ఆల్మెట్టీ గురించే మాట్లాడుతుంది. ఇక్కడ అధికార పార్టీలో ఉంటూ చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడ్డం లేదు. గతంలో 75 శాతం డిఫెండబులిటీ పేరుతో ఎగువ రాష్ట్రాలకు మేలు చేస్తూ దిగువ రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఓ నిబంధన పెట్టారు. దానిపైన కూడా పోరాటం చేయాలి. మరోవైపు ఎగువ ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించకూడదు.. దిగువ ప్రాంతాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్న వాదన వినిపించడం లేదు. ఆల్మెట్టీ 274 టీఎంసీల సామర్ధ్యంతో విస్తరిస్తే.. జూరాల, నారాయణపూర్ దాటి ఏపీకి ఎప్పుడు నీళ్లొస్తాయి? మరోవైపు జూరాల దగ్గర నెట్టంపాడు, బీమా, కోయిల్ సాగర్ వంటి అనేక ప్రాజెక్టులను తెలంగాణా ప్రభుత్వం లిఫ్ట్ చేస్తోంది. ఈ పరిస్థితుల్లో రాయలసీమ భవిష్యత్తు ఏంటి అన్న దానిపై చంద్రబాబు ప్రభుత్వం కనీసం కనీస చిత్తశుద్ధి కూడా లేకుండా వ్యవహరిస్తోంది. గతంలోరాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించి దాదాపు పూర్తిచేస్తేదానికి పర్యావరణ అనుమతులు లేవని చెబుతున్నారు. కేంద్రంలో మీ బలంతో ప్రభుత్వం నడుస్తుంటే ఎందుకు సాధించలేకపోతున్నారు ? రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ తో సహా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయడం లేదు ? జీ ఎన్ ఎస్ ఎస్ నుంచి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కు కలిపే అద్భుతమైన ప్రాజెక్టును పక్కన పెట్టారు. రాయలసీమ ప్రాజెక్టులపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు, ప్రాజెక్టులపై అవగాహన లేదు కేవలం కల్లిబొల్లి మాటలు చెబుతున్నాడు. దాదాపుగా 17 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసి రాయలసీమ ప్రాంతానికి ఏం చేశావు చంద్రబాబూ?

### రాయలసీమ అభివృద్ధి వైయస్సార్ హయాంలోనే..

రాయలసీమ ప్రాంతానికి మెడికల్ కాలేజీలు వచ్చాయంటే వైయస్సార్, వైయస్.జగన్ హయాంలో మాత్రమే. పోతిరెడ్డి పాటు కూడా వైయస్సార్ టైంలోనే వచ్చింది. ఎప్పటి నుంచో కలలు కంటున్న నంద్యాల, అన్నమయ్య, తిరుపతి జిల్లాలు ఏర్పాటు చేసిన ఘనత కూడా వైయస్.జగన్ కే దక్కుతుంది. మరోవైపు శ్రీ సిటీని వైయస్ .రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేస్తే ఆయన ఆలోచనలకు అనుగుణంగా వైయస్.జగన్ హయాంలో కొప్పర్తి, ఓర్వకల్లు సెజ్ లు ఏర్పాటు చేశారు. పరిశ్రమలు, ఇరిగేషన్ అభివృద్ధి అంతా రాయలసీమలో వైయస్సార్, వైయస్.జగన్ హయాంలో వచ్చినవి మాత్రమే. మీ హయాంలో అభివృద్ధి లేకపోగా... అన్యాయం జరుగుతుంటే కూడా నోరు విప్పి మాట్లాడకపోవడం దారుణం.

### ప్రజాధనంతో విలాసాలు

ఢిల్లీకు వారానికొకసారి తండ్రీకొడుకులు వెళ్లి షో చేస్తూ.. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజలకు పైసా ఉపయోగం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి స్థాయిలో చంద్రబాబు ఏడాదిన్నరలోనే 71 సార్లు విజయవాడ నుంచి హైదరాబాద్ కు వెళ్తే 77-80 దఫాలు డిప్యూటీసీఎం, లోకేష్ లు ఇదే మాదిరిగా ప్రత్యేక విమానాలు, ప్రత్యేక హెలీకాప్టర్ లలోనూ చక్కర్లు కొడుతున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ రాష్ట్రంలో లేకుండా హైదరాబాద్ కే పరిమితం అయ్యారు. కరోనా సమయంలో హైదరాబాద్ లో ఇళ్ళకే పరిమితం అయ్యారు. ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ.. ప్రజా సేవ గురించి, ప్రజల గురించి మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి విజయవాడలో ఉండి పరిపాలన చేయకుండా 70 దఫాలుకుపైగా హైదరాబాద్ కు ప్రత్యేక విమానాల్లో షికార్లు చేస్తున్నారు.

### అన్ని వర్గాల ప్రజలకూ బాబు మొండిచేయి

16 నెలల పాలనలో ఇప్పటికే మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు అన్యాయం చేశారు. ఏ పంటకూ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయింది. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా కింద రెండేళ్లకు దాదాపు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం రూ.5వేలు ఇచ్చి అంతా ఇచ్చామని చేతులు దులుపుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర ఉండడం లేదు.. వేసుకున్న పంటకు యూరియా కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. వైయస్.జగన్ ప్రభుత్వంలో మూడు విడతలుగా డ్వాక్రా రుణాలు మాఫీ చేశారు. మరోవైపు సున్నావడ్డీకి రుణాలు, చేయూత, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం వల్ల మహిళలకు మేలు జరిగించే కార్యక్రమం చేశారు. ఇవాళ నెలకు రూ.1500 చొప్పున 18 ఏళ్లు దాటిన మహిళలకు ఇస్తామన్నది కూడా ఇవ్వడం లేదు. యువతను సర్వనాశనం చేస్తూ.. గంజాయితో కాలేజీలు, స్కూల్లు విచ్చలవిడిగా తయారైన పరిస్థితి నెలకొంది. నిరుద్యోగ భృతి లేదు, ఉద్యోగులకిచ్చిన హామీలుపై పట్టించుకున్న దాఖలాలు లేవు. పొలిటికల్ గేమ్ కోసం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా సస్పెండ్ చేస్తూ పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తూ దుర్మార్గమైన పాలన చేస్తున్నారు. గతంలో రూ.10 లక్షల కోట్లు అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేశారు. గతంలో వైయస్.జగన్ హాయంలో ఐదేళ్లలో కేవలం రూ.3 లక్షల కోట్లు మాత్రమే అప్పులు చేస్తే ఏడాదిన్నర కాలంలో రూ.2 లక్షల కోట్లు అప్పు చేసి ప్రజా సంక్షేమం కూడా చేయడం లేదు. చేసిన అప్పు ఏం చేస్తున్నట్టు ? సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? వివేకానందరెడ్డి హత్యలో మా పార్టీపై నిందలు మోపుతున్నారు. అధికారంలో ఉండి కూడా ఎందుకు మీరు చర్యలు తీసుకోలేకపోతున్నారు? ఎవరు అడ్డుపడుతున్నారు? కేవలం ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారు. లిక్కర్ కేసుపై నోటికొచ్చినట్లు తప్పుడు ప్రచారం చేశారు. ఎంపీ మిధున్ రెడ్డి కేసులు ఇది చాలా స్పష్టంగా వెల్లడైంది. వైయస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధించడం మినహా మీరు చేసిందేమీ లేదు.

రాయలసీమ ప్రాంత వాసులుగా ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వినకపోతే ఆందోళనకు కూడా సిద్ధం. దుర్మార్గంగా వ్యవహరించి రాయలసీమకు అన్యాయం చేయవద్దు. ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణమే ఆల్మెట్టీ టెండర్లు రద్దయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో ఉన్న తన భాగస్వామ్య ప్రభుత్వాన్ని ఒప్పించాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేసారు. భవిష్యత్తులో శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువన మరే ప్రాజెక్టు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తేల్చి చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనికైనా సిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సరైన వివరణ ప్రజలు ఇవ్వాలని లేని పక్షంలో ఆల్మెట్టీపై ప్రజా సంఘాలు, తటస్థ వ్యక్తులు, రైతులు, రైతు సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

## సంపాదకీయం

# గాంధేయ భావజాలానికి ప్రతిరూపం

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భం దేశ ప్రజలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని, సత్యం-అహింస సిద్ధాంతాలను మాత్రమే కాదు, మానవతా దృక్పథాన్ని కూడా గుర్తు చేస్తుంది. అదే సందర్భంలో దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించడం విశేషం. గాంధీజీ జీవితం జైలు అనుభవాలతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఎన్నో సార్లు నిర్బంధించ బడ్డారు. అయితే ఆయన దృష్టిలో జైలు శిక్ష కేవలం శిక్ష మాత్రమే కాదు, ఆత్మ పరిశీలనకు, నైతిక సవరింపులకు, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఒక పాఠశాల. ఖైదీల పట్ల ద్వేషం చూపకుండా మానవతా విలువలతో వ్యవహరించడం సమాజాన్ని ఆరోగ్యవంతం చేస్తుందని ఆయన నమ్మారు. ఈ ఆలోచనలే నేటి ఖైదీల సంక్షేమ దినోత్సవానికి మూల ప్రేరణ. ప్రస్తుతం భారత దేశంలో సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లు, సబ్ జైళ్లు, ప్రత్యేక నిర్బంధ కేంద్రాలు కలిపి 1,300 పైగా జైలు సంస్థలు ఉన్నాయి. 2023 నాటి జైలు గణాంకాల ప్రకారం దేశంలో 5,54,000 మందికి పైగా ఖైదీలు ఉన్నారు. వీరిలో సుమారు 77 శాతం మంది ఇంకా తీర్పు వెలువడని అండర్ ట్రయల్స్ వర్గానికి చెందినవారే. అంటే వారు నేరం రుజువు కాకముందే దీర్ఘకాల నిర్బంధంలో ఉండి పోతున్నారు. జైళ్ల సామర్థ్యం సుమారు 4.5 లక్షల వరకు మాత్రమే ఉన్నందున ఆక్రమణ రేటు 120 శాతానికి పైగా ఉంది. దీని వలన మౌలిక సౌకర్యాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఆహార లోపాలు, మానసిక ఒత్తిడి వంటి ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఈ వాస్తవికతలో ఖైదీల సంక్షేమం, సవరింపులు, పునరావాసం మరింత అత్యవసరంగా మారాయి. అక్టోబర్ 2న జైళ్లలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఖైదీలకు ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన కార్యక్రమాలు, మానసిక వైద్య సలహాలు అందిస్తారు. వృత్తి శిక్షణా కేంద్రాల్లో కొత్త కోర్సులు ప్రారంభించి, కొన్నిచోట్ల కంప్యూటర్ శిక్షణ, కుట్టు, చెక్కపని, ముద్రణల వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారు. ఖైదీలు సృజనాత్మకతను ప్రదర్శించే హస్తకళల ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఇవ్వడం వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది. కొన్నిచోట్ల ప్రత్యేక భోజన ఏర్పాట్లు, నూతన దుస్తులు పంపిణీ కూడా చేస్తారు. ఇవన్నీ ఖైదీల మనసుల్లో ఆశాజ్యోతి వెలిగించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. జైలు వ్యవస్థలో ఉన్న ప్రధాన సమస్యలు అధిక జనసాంద్రత, తీర్పు ఆలస్యం, మానసిక ఆరోగ్య సేవల లోపం, సామాజిక అవమానం. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన %వీశీసవశ్రీ ూతీఱంశీఅ మీఅబఖ్శీ% (2016) ఒక మార్గదర్శకంగా ఉంది. ఇందులో ఖైదీల హక్కులు, మౌలిక సదుపాయాలు, పునరావాస విధానాలపై దృష్టి పెట్టబడింది. అయినప్పటికీ అమలు విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలు కనిపిస్తున్నాయి. తిహార్ జైలు వంటి కొన్ని కేంద్రాలు పునరావాస కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయి. అక్కడ గాంధీయ అధ్యయన కేంద్రం, వృత్తి శిక్షణా విభాగాలు, పుస్తక పఠనశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. కొందరు ఖైదీలు అక్కడి నుంచి డిగ్రీలు, డిప్లొమాలు పూర్తి చేసి సమాజంలో తిరిగి స్థిరపడు తున్నారు. ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పనిలో భాగస్వామ్యం అవుతూ ఖైదీల పునరావాసానికి తోడ్పడుతున్నాయి. ఖైదీల సంక్షేమ దినోత్సవం ఒక రోజుకు పరిమితమయ్యే ఉత్సవం కాదు. ఇది సమాజానికి గుర్తు చేసే నినాదయఖైదీ కూడా మానవుడే, అతనికి సవరించు కోవడానికి, తిరిగి సమాజంలో నిలబడడానికి హక్కు ఉంది. వేగవంతమైన న్యాయ సేవలు, చిన్న నేరాలకు సులభతరమైన బెయిల్ విధానం, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు, విడుదల అనంతరం ఉపాధి భరోసా ఇవన్నీ ఖైదీకి తిరిగి జీవనోపాధి కల్పించగల మార్గాలు. మహాత్మాగాంధీ చూపించిన సత్యం, అహింస, క్షమ అనే విలువలే ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆత్మ. శిక్ష అనేది ప్రతీకార పద్ధతి కాక పునరుద్ధరణ సాధనం కావాలి. జైలు ఒక శిక్షా స్థలమే కాదు, జీవన పాఠశాల కావాలి. ఖైదీ సమాజంలో తిరిగి సత్పౌరుడిగా నిలబడేలా చేయడం ప్రభుత్వ, న్యాయ వ్యవస్థ, సమాజం అంతా కలసి భుజానికెత్తు కోవలసిన బాధ్యత. అక్టోబర్ 2న జరుపుకునే ఖైదీల సంక్షేమ దినోత్సవం ఈ మార్గంలో మానవత్వపు కాంతి దీపంలా నిలుస్తుంది.

# నియోజవర్గ పరిధిలో.... పలు









కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(సెప్టెంబర్ 01,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం మైలవరం నియోజకవర్గం పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే వసంత దంపతులు. .......విజయదశమి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా మైలవరం వసంత వెంకట కృష్ణ ప్రసాదు సతీసమేతంగా, బంధుమిత్రులతో విజయవాడలో ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్ధిని అలంకారంలో ఉన్న దుర్గాదేవిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో వారిని సాదరంగా స్వాగతించారు. వేదపండితులు ఆశీర్వదించి, అమ్మవారి చిత్రపటం, తీర్ధప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ విజయదశమి దసరా పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, శుభాలను నింపాలని ఆకాంక్షించారు. అమ్మవారి అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత........ ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 42,265 మందికి రూ.18.31 కోట్ల పింఛన్ సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో, జక్కంపూడిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, కూటమి నేతలు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.రెడ్డిగూడెం మండలంలో 7201 మందికి రూ. 3,07,15,000లు, మైలవరం మండలంలోని 9584 మందికి రూ.4,13,67,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 6917 మందికి రూ.3,01,10,500లు, జి.కొండూరు మండలంలోని 8540 మందికి రూ.3,63,90,500లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4774 మందికి రూ.2,13,86,000లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5249 మందికి రూ.2,31,37,500 లు మంజూరవ్వగా,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.......!కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జి.ఎస్.టి 2.0 ధరలతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ సూపర్ మార్కెట్, ఎలక్ట్రానిక్ షాపులలో ఉన్న వస్తువుల ధరలు తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువుల అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు వివరించారు.ప్రతి కుటుంబానికి సుమారు ?15,000 ఆదా అవుతుందన్నారు. వ్యాపారులకు అమ్మకాలు పెరుగుతాయని అన్నారు. సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు లాభం కలుగుతుందన్నారు రైతులకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అని,రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12% నుండి 5%కి తగ్గించినట్లు వెల్లడించారు. దీనివల్ల అన్నదాతల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ విధానం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై యువత ఉద్యమించాలి







మాజీ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వీరశేఖర్

**బద్వేల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో సిపిఐ ఆఫీసులో అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వీరశేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను నట్టేట ముంచాయని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తాం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం ఇవి రెండు కాకపోతే నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని అబద్ధపు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఉద్యోగాల మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం పీకేసిందని అందులో మొక్కుబడిగా ఉపాధ్యాయ ఉద్యోగాలను విడుదల చేసి నిరుద్యోగులకు ఆసరాగా నిలిచామని సంకలు గుద్దుకుంటుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో దాదాపు మూడు లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిపైన ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆయన అన్నారు నిరుద్యోగులకు ఉద్యోగం లేదా ఉపాధి లేక నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని మాటలైతే చెప్పారు గానీ ఉద్యోగాలు ఎలాగో ఇవ్వరు కనీసం ఉపాధి అవకాశాలైన కల్పిస్తారేమో అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కార్పొరేషన్ ల ద్వారా సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అలాగైనా ఉపాధి లభిస్తుందని అనుకోగా కార్పొరేషన్ లోన్లు ఈ ప్రభుత్వం విడుదల చేసి వెంటనే అప్లికేషన్లను పక్కన పెట్టిందని ఆయన అన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు పైన శ్వేత పత్రం విడుదల చేసి అదే నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని లేని పక్షంలో యువత రోడ్డుపైకి వచ్చి ఉద్యమాలు చేస్తుందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్, మాజీ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగేశం, నాగరాజు పాల్గొన్నారు. అనంతరం బద్వేల్ పట్టణ ఏ ఐ వై ఎఫ్ నూతన కమిటీని కోవడం జరిగింది. అధ్యక్షులుగా మునిరత్నం కార్యదర్శిగా భరత్ సహాయ కార్యదర్శులుగా శ్రీను మనోజ్ మహేంద్ర ఉపాధ్యక్షులుగా తిమోతి,తేజ,బాలకృష్ణ, కోశాధికారి గా ఇమ్మాన్యూల్ ను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రగతి పథంలో డబల్ ఇంజన్ ప్రభుత్వం.







సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ..!
ర్యాలీలో పాల్గొన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!
ప్రతి సంవత్సరం 8 కోట్లు రూపాయలు ప్రజలకు ఆదా..!

**వింజమూరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రగతి పథంలో డబల్ ఇంజన్ ప్రభుత్వం నడుస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్లోని జిఎం హోమ్ నీడ్స్, మరియు మెడికల్ షాపుల వద్దకు వెళ్లి షాపు యజమానులతో మాట్లాడారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వారి ద్వారా మీడియాకు వివరించారు. అనంతరం ట్రాక్టర్ పై విక్టరీ చూపుతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలకు, షుగర్, బిపి,కిడ్నీ, మరియు గుండె కు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు సూపర్ జీఎస్టీ ద్వారా మందుల ధరలు భారీగా తగ్గాయి అన్నారు. అదేవిధంగా రైతన్నల రైతు రథం ట్రాక్టర్ పై ఒక్క లక్ష 20వేల రూపాయలు తగ్గినట్లు తెలియజేశారు. గతంలో ఉన్న 18 శాతాన్ని ఐదు శాతం వరకు జీఎస్టీ తగ్గించి లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నెత్తిన భారం లేకుండా, లబ్ధిని చేకూర్చింది అని తెలిపారు. ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి



ఎనిమిది వేల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను నేరుగా అమలు పరుస్తున్నారని తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉన్నారన్నారు. ముఖ్యంగా జిఎస్టి 20 తో నిత్యసరాలు ఔషధాలు స్టేషనరీ వస్త్రాలు క్రీడా వస్తువులు రవాణా మహిళలకు చిన్నారులకు సంబంధించిన వస్తువులపై జీఎస్టీ భారీగా తగ్గిందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ పరికరాలు ఎం ఎస్ ఎమ్ ఇల్లు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం ,టూరిజం ,ఆదిత్య రంగం, రవాణా, లాజిస్టిక్ క్రీడా పరికరాలు, విద్యుత్, ఆటోమొబైల్, తదితర వాటిపై జిఎస్టి తగ్గిందన్నారు. కనుక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ నల్లగొండ సృజన, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి,మంచాల శ్రీనివాసులు నాయుడు , యా రవ కృష్ణయ్య, పోలినేని చంద్రబాబు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, గురజాల వెంకటరమణయ్య, గురజాల వాసు నాయుడు, బిజెపి మండల కన్వీనర్ డేగా మధు యాదవ్, జనసేన మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, కటకం లక్ష్మీ ప్రసన్న, గంగ పట్ల హజరత్, నూతల పాటి జయలక్ష్మి, దుద్దుగుంట శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, తిరుపతి ఆచారి, ఎస్కే బాదుల్లా,ఏ డి ఏ శేషగిరిరావు, ఏవో వాసు, ఉద్యాన శాఖ అధికారి, ఎస్.కె సాహిల్, పంచాయతీ కార్యదర్శి రామారావు, కలిగిరి సీఐ వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ ఆవిష్కరణ..

కొడవలూరు మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ గారు మరియు రాష్ట్ర ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు గారు..



**అక్టోబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్స్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్ మోహన్ రెడ్డి గారు చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. కూటమి నాయకుల అన్యాయాలకు, అక్రమాలకు గురైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి చేరుతుందని ఇది జగనన్న మనకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ మరియు కొడవలూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టిఆర్ భరోసా

సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం(01/10/2025) పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.



**అక్టోబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** గతంలో ఎలక్ట్రిషన్ గా పనిచేసి మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన పక్షవాతం రోగి సిరివెళ్ల శ్రీనివాస్(62)కు రూ.15వేలు, ఒంటరి మహిళ శారద(55)కు రూ.4వేలు పింఛన్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ యొక్క మెడికల్ రిపోర్ట్ లను స్వయంగా పరిశీలించారు. అవసరమైతే ఎమ్మారై స్కాన్ తీయించాలని, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని న్యూరాలజీ డాక్టర్ ఫణి కి చూపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల కుటుంబసభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, సచివాలయం అధికారులు మోసిన( వెల్ఫేర్ అసిస్టెంట్), రజిని( ఎడ్యుకేషన్), తదితరులు వున్నారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 1** ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మంచి నీరు, విద్యుత్, కాలువలు, రోడ్లు, రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని,ప్రతి గ్రామంలోని తదితర సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. రైతులకు,వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వాణిజ్య శాఖ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, పంచాయతీ సర్పంచ్లు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మార్వో గంగయ్య , జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానేంద్ర,అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అలాగే రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 1** నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, రేషన్ సరుకుల స్మార్ట్ కార్డులను పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, టిడిపి యువనాయకుడు బచ్చల వీరప్రతాప్. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాస్ ఆచారి పల్లె గురివిరెడ్డి మల్లెల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ అల్లా బకాష్ కొండయ్య వెంకటరాముడు ఆదినారాయణారెడ్డి అల్తాప్ మల్యారెడ్డి ఓబుళరెడ్డి మిలిటరీ చంద్ర కులాయిరెడ్డి పుల్లయ్య నాగరాజు ఆచారి గంగా సుధాకర్ యాదవ్ డీలర్ శ్రీను స్టేట్ శ్రీను అంజి డీలర్ భాస్కర్ బాలయ్య మాజీ ఎంపిటిసి సుబ్బరావు డిష్ బాషా సుబ్బా శ్రీను రాము మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన అంకేం సురేష్ సతీమణి,ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(సెప్టెంబర్ 01,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన... తెలుగుదేశం పార్టీ నాయకులు, మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ సతీమణి ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని లు కలిసి గొల్లపూడి లోని శాసనసభ్యులు కార్యాలయంలో దసరా సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు వారి సతీమణి శిరీష లను శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# స్వస్త నారీ - స్వశక్త్ పరివార్ - అభియాన్

**బద్వేల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ నందు స్వస్తి నారి స్వశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ వి. వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, స్త్రీలకు రొమ్ము కాన్సర్, గర్భసయా ముకదారపు కాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి వివరించారు ఈ కార్యక్రమం లో గర్భవతులకు పౌష్టిఆహారం మరియు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించడం, 11 నుండి 19 సంవత్సరాలు యుక్త వయస్సులో ఉన్న బాలికల నెలసరి సమయములో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , శానిటేషన్ పాడ్స్ ఎలా వాడాలో చెప్పడం జరిగింది. అభ ఐడిలు, వాక్సినేషన్ పెండింగ్ గురించి ,జాతీయ కీటక జనని వ్యాధిలు మలేరియా, డెంగీ ఫీవర్, చికెన్ గున్యా, ఫైలరియా, జాతీయ కార్యక్రమాలు సంబంధించినటువంటి టీబి ముక్తభారత్ మొదలగు వాటి గురించి ప్రజలకు అవగాహన కలిపించడ జరిగింది. ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లలు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు మొదలగు వారితో వైద్య సేవలు అందించడమైనది. ఈ కార్యక్రమం లో మాతా శిశు సంరక్షణ మొదలగు జాతీయ కార్యక్రమముల పైన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శరత్ చంద్ర,డాక్టర్ సౌమ్య,డాక్టర్ వెంకట సుమన్, డాక్టర్.లక్ష్మి ప్రసన్న, స్త్రీ వ్యాధిల నిపుణులు, మరియు దంత వైద్య నిపుణులు కంటి వ్యాధి నిపుణులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య,హెల్త్ సూపర్వైజర్ వి. శివరామిరెడ్డి, క్షయ వ్యాధి ముక్తభారత్ పర్యవేక్షకులు మరియు కౌమర బాలికల హెచ్ బి టెస్ట్ రక్త హీనత గురుంచి అవగాహనా



కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ లు వీరి జనార్ధన్ రావు, శ్రీ రామయ్య, కె.వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎమ్స్, అంగన్వాడీ కార్యకర్తలు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.నిర్వహించారు

# సూపర్ సిక్స్ హామీలు ఘనత





ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదే
రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి లోని పిజిఆర్ ఫంక్షన్ హాల్ నందు లగడపల్లి మండల టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రాయచోటి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంబాబు రెడ్డి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సెక్స్ తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, పునరుద్ధరణ , మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 3000 నుంచి 4000 రూపాయలు పెన్షన్ పెంచి ఇవ్వడం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ఘనత సీఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరి ఉపాధ్యాయులకు 16,500 ఉద్యోగాలను ఇచ్చి వారి ముఖంలో ఆనందం కలిగించిన ముఖ్యమంత్రి కి నిరుద్యోగులకి నీరాజనాలు పలుకుతున్నారు. గత ప్రభుత్వం భయములో ప్రభ జిల్లాలోని గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రజలు ఇబ్బందులు తీర్చడంలో ఆయన ప్రభుత్వం విఫలమైందని అక్రమ కేసుల్లో ప్రజలు నాయకులు టిడిపి కార్యకర్తలు భయభ్రాంతులతో బతికారని విమర్శించారు. లక్కిరెడ్డిపల్లి లో రాంపల్లి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని, రవాణా మెరుగుకు కృషి చేస్తామని. వివిధ గ్రామాల్లో ఆయా గ్రామ సమస్యలు మంత్రి దృష్టికి కార్యకర్తలు తీసుకొచ్చారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించి ఆ పథకాన్ని మెరుగుపరిచేందుకు ఆ కృషి చేస్తున్నారు. రైతులకు యూరియా అందించేందుకు అన్ని ఏర్పాటు చేయమన్నారు. వివిధ పంటలపై రైతులకు అవగాహన కలిగించేందుకు వ్యవసాయ శాఖ తనవంతు కృషి చేసేలా చూస్తామన్నారు లకిడిపల్లి మండలంలో వివిధ గ్రామాల్లోని, తాగునీటి , రోడ్లు సమస్యలు పరిష్కారం కోసం సంబంధింత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోల్ రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఆసుపత్రి కమిటీ మెంబర్ విజయభాస్కర్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, టిడిపి నాయకులు పాపయ్య, సిద్దిక వెంకట రామిరెడ్డి, బిజెపి నాయకులు కొండూరు వెంకట రామరాజు, టిడిపి నేత పకీరయ్య, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, రాయచోటి టిడిపి నాయకులు మదన మోహన్ రెడ్డి, టిడిపి కుప్పం పరిశీలకులు , గాజుల ఖాదర్ బాషా, టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున తదితరులు . పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ విజయాలు అందిపుచ్చుకోవాలి

**అక్టోబర్ 01 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ.. తమ జీవితాల్లో విజయాలు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి గెలిచిన పర్వదినం విజయదశమి అని, ప్రజలందరికీ మంత్రి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరిగాయని, ఆ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై పుష్కలంగా ఉండి, భక్తుల కోరికలు నెరవేరాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పరంజ్యోతి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, విజయదశమి స్ఫూర్తితో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ నెల్లూరు, అక్టోబర్ 1 : ప్రజలందరికీ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడు పై మంచి సాధించిన విజయం సందర్భంగా దసరా పండగ నిర్వహించుకుంటారని మంత్రి నారాయణ తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో



ఆనందంగా పండగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. విజయదశమి సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆ జగన్మాత ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికీ విజయాలు



లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.

## కృష్ణా వరదల నష్టాల అంచనాలు రైతులకు మేలు కలిగేలా ఉండాలి

మంత్రి అనగాని సత్యప్రసాద్

**బాపట్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణా నది వరదల కారణంగా నీట మునిగిన పంట పొలాలు నష్టాల అంచనాలు రైతులకు మేలు కలిగే విధంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం కొల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, వరదలు తగ్గిన తర్వాత పంట నష్టాలను ఖచ్చితంగా, రైతులకు లాభదాయకంగా లెక్కించాలని చెప్పారు. గ్రామాల నుండి వరదనీరు తగ్గిన వెంటనే శానిటేషన్ పనులు, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతి సంవత్సరం వరదల వల్ల నష్టం జరుగుతుండగా, రివర్ కన్జర్వేటివ్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు .జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రేపల్లె రెవెన్యూ డివిజన్‌లోని 27 హాబిటేషన్లకు 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు సమన్వయంతో పనిచేసి ఏడు రోజుల్లో పంట నష్టాలను అంచనా వేయాలని సూచించారు. ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, వరదల వలన రైతులు మరోసారి ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం రైతుల మేలు దృష్టిలో పెట్టుకొని



సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు పరిధిలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, పౌరసరఫరాల అధికారి అమీర్ భాష, జెడి మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన... గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్



**జి.కొండూరు:(సెప్టెంబర్ 01,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలు మేరకు.... .జి.కొండూరు గ్రామానికి చెందిన... తెలుగుదేశం నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మరియు సీనియర్ టిడిపి నాయకులతో కలిసి జి.కొండూరు గ్రామంలోని అర్హులైన పెన్షన్ లబ్ధిదారుల గడపగడపకు వెళ్లి, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగానే తెలుగుదేశం పార్టీ,గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ...చ తప్పకుండా నెరవేరుస్తున్నారని, అదే బాటలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పాలన అందించడం ఆనందదాయకమన్నారు. ఈ క్రమంలోనే పెన్షన్ లబ్ధిదారులు... పెన్షన్లు కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న తరణంలో గడప వద్దకు వచ్చి పెన్షన్ అందించే,విధానం ఎంతో ఆనందం కలిగిస్తోందని,తాము ఎప్పుడు ఉంటే అప్పుడే ఇంటికొచ్చి మాకు అధికారులతో,నాయకులతో పెన్షన్లు ఇస్తుండడం సంతోషంగా ఉందని, దీని వల్ల తమకు ఎంతో మేలు జరుగుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేయడం విశేషం!

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ పత్రికా ప్రకటన


**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 1** 2025-26 విద్యా సంవత్సరానికి జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ ట్రైనింగ్ కోర్సు (3సంవత్సరాల కోర్సు) నందు ప్రవేశం నిమిత్తం అర్హులైన ఆడ మరియు మగ అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ శిక్షణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ/ ప్రైవేటు శిక్షణ పాఠశాలలో ఇవ్వబడును ద్వారా ప్రవేశ దరఖాస్తుల ఆన్ లైన్ దాఖలు కన్వీనర్ మరియు మేనేజ్మెంట్ కోటా సీట్లు రెండింటి కొరకు దరకాస్తు చివరి గడువును 25.10.2025 వరకు పొడిగించబడింది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 500/- చెల్లింపునకు చివరి తేదీ: 25.10.2025 డౌన్ లోడ్ చేయబడిన దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 25.10.2025. తదుపరి, సంబంధిత వివరాల కొరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కడప కార్యాలయము ను సంప్రదించగలరు. వివరమైన ప్రకటన ఆన్ లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్ సైట్ అనగా నందు లభ్యమగును. డా. నాగరాజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, కడప, వైయస్సార్ జిల్లా.

## ఉలిందకొండ గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 01 పాణ్యం నియోజవర్గంలోని** ఉలిందకొండ గ్రామంలో టీడీపీ సీనియర్ నేత సింగల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణ చేతులమీదుగా పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ పథకం ఎమ్మెల్యే,గౌరు చరిత రెడ్డి ఆదేశాలతో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యుద్ధం శ్రీకాంత్, ఏఎన్ఎం రంగవల్లి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరులో.....ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేత



**జి.కొండూరు:(సెప్టెంబర్ 01,ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ పరిధిలోని జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు సచివాలయం ఉద్యోగస్తులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అప్పులు అప్పగించి వెళ్ళిపోయారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన క్రెడిబుల్టీతో రాష్టాన్ని నడుపుతున్నారని తెలిపారు.దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని తెలిపారు.

## బాపట్ల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

పెద్ద ఎత్తున లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని 12వ వార్డు వెంగళ విహార్ చర్చి సమీపంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని స్వయంగా లబ్ధిదారుల చేతికి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సమయానుకూలంగా అందజేస్తోందని, ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవినీతి చోటు చేసుకోకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు . పేదల జీవితాల్లో నమ్మకం కలిగించేలా ఈ పథకం ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రేయ, వార్డు ప్రెసిడెంట్ వసుమర్తి యోనా, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి, పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం





**- ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్లు అందించిన ఘనత కూటమిదే**

**- దేశంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ బిల్లులపై యూనిట్ కు 13 పైసలు తగ్గింపు**

**- జీఎస్టీ తగ్గింపుతో లబిదారులకు ఎంతో మేలు**

**- ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం కోటిపల్లి , మజ్జిల పేట గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి లబ్దిదారులకు ఫించన్లు అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవ్వా తాతలు ముఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వాళ్ల కోసం ఎన్ని వేల కోట్లైనా ఖర్చు పెట్టడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం గెలిసిన మరుక్షణం నుండే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3000 రూపాయలు పింఛన్ 4000 కి పెంచారని, వికలాంగుల పింఛన్ 6000 పెంచారని అలాగే 100% వికలాంగులకి 15000 రూపాయలు ఇస్తున్నామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ప్రజల కోసమే పని చేస్తుందన్నారు.పన్నుల భారం తగ్గించి ప్రజలకు మేలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మొట్టమొదటి సారి విద్యుత్ బిల్లులు తగ్గించే చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కొనియాడారు. ఒక యూనిట్ కు రూ. 13 పైసలు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఏ .సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఎంపిడిఓ వాసుదేవ రావు , టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ,మాజీ సర్పంచ్ ,సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి ఇందుధరు, గురుగుబెల్లి శివ శంకర్ ,మాజీ ఎంపీటీసీ ప్రతినిధి సువ్వారి రవణ మూర్తి,ఎన్ని ప్రభాకర రావు ,పి మల్లేశ్వర రావు , ఎల్ రాము , వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి సత్యం , సీపాన భాస్కర రావు ,పోలాకి వెంకట రమణ , ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ..

## అవ్వాతాతలకు, మహిళలకు, పేదలకు కొండంత భరోసా

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ .. అవ్వాతాతలకు, మహిళలకు, పేదలకు కొండంత భరోసా అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలోని 17 వ వార్డు కౌన్సిలర్ నాగారత్న ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటింటికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు స్వయం గా పంపిణి చేశారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణ స్వామిఅనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ వార్డులలో ప్రతి లబ్ధిదారుల ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు.ఇదే వార్డులలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా అమలు చేసిన పథకాలు,అభివృద్ధి, తదితర వివరాలను స్వయం గా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమని, సంపద సృష్టించి, పేదలకు పంచుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలతో సమయం వృధా చేయమని, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వివరించారు.సమాజంలో ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు సిఎం చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం ద్వారా పేదలను అడుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 4వ తేదీన ఆటో, కార్ డ్రైవర్లకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలుపరచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్అధ్యక్షులు గుణ శేఖర్,రామన్న చౌదరి, మార్కెట్ డైరెక్టర్ కేసీ హరి, పత్తి హిమబిందు,సెక్రెటరీ ఫజిల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్



నాయకులు బండారు ఆనంద్,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, కౌన్సిలర్ నాగరత్న,తలారి మస్తానప్ప,కౌన్సిలర్లు అరుణ,మెహర్ నిషా,రవీంద్ర కుమార్,వై సుధాకర్, మునయ్య, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు టిడిపి ఇన్చార్జిలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్లపూడి ,అక్టోబర్1, ప్రజాజ్యోతి న్యూస్** సంక్షేమాన్ని అభివృద్ధిని రెండు కళ్ళులా చూసుకుంటూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ ముందుకు సాగుతుందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ ను అందించి గ్రామంలో జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మరియు పాడి రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం సబ్సిడీపై అందించే మినీ గోకులాల షెడ్లకు భూమిపూజ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా నెరవేర్చడం జరుగుతుందని. అంతేకాకుండా పేద ,మధ్యతరగతి, రైతులు వ్యవసాయానికి వాడే పనిముట్ల కొనుగోలు విషయంలో భారం లేకుండా ఉండడం కోసం 99 వస్తువులు పై పూర్తి గా జీఎస్టిని తొలగించి కొన్ని వస్తువులపై భారీగా జీఎస్టీ శాతాన్ని తగ్గించడం జరిగిందన్నారు. ఇల్లు లేని వారికి త్వరలోనే పక్కా ఇల్లు మంజూరు చే యడం జరుగుతుందని అంతే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థలాలు లేని వారికి స్థలాలను మంజూరుచేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రాపాక. రాజేశ్వరి, ద్విసభ్య కమిటీ సభ్యులు మరియు సొసైటీ అధ్యక్షులు జొన్న లగడ్డ. సుబ్బారాయ చౌదరి, మద్దిపా టి. ప్రకాశం, మద్దిపాటి.రామారావు, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల. శ్రీరామ్, మ ద్దుకూరి. ఎర్రబ్బులు, మద్దుకూరి. శ్యాంసుం దర్రావు, సిద్ధా.దుర్గాప్ర సాద్, కాకర్ల.సత్యేంద్ర, ముళ్ళ పూడి. రామచంద్రం,కూచిపూడి గణపతి వివిధ శాఖల అధికారులు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మోడీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమే ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా దేశాన్ని కాపాడాలి అంటే ఓటు చోరీని ఆపాలి.

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 1** ఓటరు నాడీ ఓటరు జాబితా పై సమగ్రంగా రాహుల్ గాంధీ అధ్యయనం చేశారు. తద్వారా దేశం మొత్తం బిజెపి ఎన్నికలు గెలుస్తుంది అంటే అది కేవలం ఓట్లు చోరీతోనే గెలిచిందని రాహుల్ గాంధీ సాక్షాలతో సహా నిరూపించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఆదేశానుసారం ఈ రోజు ప్రొద్దుటూరులో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలందరికీ బిజెపి ఎలా ఓట్ల చోరీ చేసిందో తెలియజేస్తాము. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది. ఎన్నికలు సరైన విధానంలో జరిగినప్పుడు ఇలాంటి పరిణామాలే దేశంలో తలెత్తుతాయి. ఈవీఎం మిషన్లు హ్యాక్ చేసి, డూప్లికేట్ ఓట్లు నమోదు చేసుకొని, దొంగ ఓట్లను బిజెపి బనాయించింది. ప్రజలు ఎవరు మీ ప్రధానిగా చూడాలను కుంటున్నారో సూ స్పష్టంగా తెలియ వస్తుంది. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసే విధంగా, సామాజిక మాధ్యమాలు, పత్రికలు, కరపత్రాల ద్వారా, టీవీల ద్వారా ఓటు చోరీని ప్రజలకు తెలియజేస్తామని తెలియచేశారు. ఓట్లు చోరీ జరిగితే ప్రజలకు విలువ ఉండదు.. నాయకులకు బాధ్యత ఉండదు. మనం గంటల సమయం లైనులో నిలబడి వేసే ఓటుకు విలువ ఉండదు. ప్రజల అభిప్రాయంతో పని ఉండదు. ప్రజా తీర్పుతో అసలు అవసరం ఉండదు. ఎందుకు అంటే మనము ఎవరికి ఓటు వేసినా అది బీజేపీకి పడుతుంది వారే గెలుస్తారు. అలాంటప్పుడు నాయకులకు బాధ్యత ఉండదు ఇచ్చిన హామీలు నెరవేర్చరు. ఎందుకంటే వారికి ప్రజల ఓట్లతో అవసరం ఉండదు అలాంటప్పుడు నిరుద్యోగం పెరిగిపోతుంది, నిత్యావసర వస్తువులపై ధరలు పెరిగి పోతాయి, ఇలా అనేక సమస్యలతో ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది ఓటు చోరీని ఆపే బాధ్యత మనఅందరిపైనా ఉందని తెలియచేసారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా.

## అధిక వర్షాల వల్ల పంట నష్టం

**నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి సిపిఐ డిమాండ్**



**గోనెగండ్ల మండలం ప్రజా జ్యోతి (అక్టోబర్ 01):**అధిక వర్షాలకు పత్తి పొలాలు నదిని తలపిస్తూ, సెలయేర్లు గా ప్రవహిస్తున్నాయని సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, బుధవారం గోనెగండ్ల మండలంలోని పెద్దమరివీడు మరియు గుల్లమరసు గ్రామాలలో నష్టపోయిన పత్తి పంటలను సిపిఐ మరియు ఏ ఐ కె స్ ఆధ్వర్యంలో పరిశీలిస్తూ నష్టపోయిన ప్రతి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల గ్రామాల్లో వరద ముంపున కు గురైన పంట పొలాలు నష్టం ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్.



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 01):** మండలం పరిధిలోని గురజాల గ్రామ పంచాయతీలో మిట్టసోమపురం, రాయచోటి గ్రామాల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు వంక ప్రాంతాల్లో వరద ముప్పు ఏర్పడి, వంక తీర ప్రాంతంలో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి కష్టపడి పంటలు వేసుకుంటే ఎడ తెరపి లేని వర్షాలతో వంకలు పొంగి పోర్లి వరద నీరు పంట పొలాల్లోకి వచ్చి తమకు తీరని నష్టం మిగిల్చిందని రైతులు వాపోతున్నారు. చెట్లు, పొదల కారణంగా పూడిక ఏర్పడి తుంగభద్ర నదిలోకి పారాల్సిన వరద నీరు పంట పొలాల్లోకి వస్తున్నాయని, వంకలో పూడికతీత పనులు చేపట్టి తమ పొలాలు వరద ముప్పుకు గురి కాకుండా కాపాడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రెడ్బుక్ తో వైసిపి నాయకులను కార్యకర్తలను వేదింపులకు గురిచేయడంతప్ప రాష్ట్ర అభివృద్ధి పై ఏ మాత్రం లేదు.

**కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ.**




**పోడూరు, అక్టోబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వైసీపీ నాయకలు, కార్యకర్తల పైన అక్రమ కేసులు పెట్టి వేదించడం తప్ప, రాష్ట్ర అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వానికి చేతకాదని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి గుడాల గోపి ఆద్వర్యంలో జరిగిన డిజిటల్ బుక్ గల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జోగాడ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేవలం వైసిపి నాయకులను కార్యకర్తలను వేదింపులకు గురిచేయడం పై ఉన్న శ్రద్ద రాష్ట్ర అభివృద్ధి పై ఏ మాత్రం ఫోకస్ చేయడం లేదని విమర్శించారు.అబద్దాలు తప్ప ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే ఆక్రమ కేసులు వేదింపులు గురి చేస్తున్నారని అందుకే డిజిటల్ బుక్ ను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారన్నారు. అన్యాయంగా వేదింపులకు గురైన సామాన్య ప్రజలు కూడా ఈ డిజిటల్ బుక్ లో గల యాప్ లో ఆ వివరాలు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.వైసిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వైసిపి బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి జిల్లా కార్యదర్శి శంకరాపు శ్రీనివాసరావు, సినియర్ నాయకులు బుంగా పెద్ది రాజు, దొంగ జ్యోతి బసు, నక్కా సత్యనారాయణ మరియు నియోజకవర్గ వైసిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు: టీడీపీలోకి చేరికలు



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్ 01):** మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకుడు యూసుఫ్, 27వ వార్డుకు చెందిన బాబు, పెద్దమరివీడుకు చెందిన దస్తగిరి, 8వ వార్డుకు చెందిన రవితేజ ఆధ్వర్యంలో బుధవారం వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా చేరిన వారికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే హామీ తెలిపారు.

## గోదావరి స్నానానికి ఎవరు వెళ్ళవద్దు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి, అక్టోబర్1,ప్రజాజ్యోతి న్యూస్** గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరి ఘాట్ లను పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం గోదావరి చాలా వేగంగా ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు ఎవరు కూడా నదిలో స్నానాలకు వెళ్ళవద్దని హెచ్చరించారు. అంతే కాకుండా మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. రెవెన్యూ పర్యవేక్షణలో నది తీరాన్ని వీఆ ర్వోలు ఎప్పటికప్పుడు ప్రతి ఘాట్ లను పరిశీలిస్తున్నారన్నారు. అలాగే ప్రతి ఘాట్ లోను హెచ్చరిక బోర్డుల ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తహసిల్దార్ వెంట వేగేశ్వ రపురం వీఆర్వో సంజీవరావు ఉన్నారు

# ఉదయగిరి ఎస్టీ కాలనీలో ట్యాంకర్ ఏర్పాటు...





**ఉదయగిరి అక్టోబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి ఎస్టి కాలనీలో పైపులు పగిలిపోయి మరమ్మతులు గురి కావడంతో గత నెల రోజులుగా నీటి సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని. విషయం తెలుసుకున్న ఉదయగిరి మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి సమస్యను పరిష్కరించే దిశగా మట్ల రామయ్య, లక్ష్మయ్య లో తమ సొంత నిధులతో మంచినీరు ట్యాంకర్ ఏర్పాటు చేశారు. దీంతో ట్యాంకర్ నుండి నీళ్లు తీసుకునేందుకు కాలనీవాసులు ఆనందంతో పరుగులు తీశారు . వీరు గతంలో కూడా వేసవికాలంలో ఉదయగిరి పరిసర ప్రాంతాల్లో ఎక్కడ నీటి అవసరం ఉన్న స్వచ్ఛందంగా ట్యాంకుల ద్వారా ప్రజలకు నీరు అందించారు. అంతేకాకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు భరోసాగా ఉంటూ వారికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే క్రమంలో వారు కృషి పట్టుదల తప్పక మరొకటి లేనిదని పలువురు కొనియాడుతున్నారు.

# ఆలయ భూములు పర్యవేక్షిస్తాం..

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్)** ఆలయ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం దేవస్థానం కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు, జొన్నవాడ ఆర్చి దగ్గర ఉండే భూమి వివాదాస్పదంగా తయారైందన్నారు. ఆ భూమి దేవస్థానం భూమిగా నమోదు అయిందన్నారు. 1934 సంవత్సరంలో రిజిస్టర్లో దేవస్థానం భూమిగా నమోదయిందన్నారు. ఈ భూమి పూల తోటగా నమోదు అయిందన్నారు. 1944లో శ్రీశైలం శివయ్య అనే వ్యక్తికి ఆ భూమి లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. నెలకు ?1 రూపాయి వంతున ఇచ్చామని, 1953 సంవత్సరం నుంచి ఆ భూమికి లీజు చెల్లించనందు వల్ల ఆరోజు ఉన్న ధర్మకర్తలు, ఆలయ అధికారులు కావలి కోర్టులో వేయడం జరిగిందన్నారు. అప్పుడు పొలం కు లీజు చెల్లించారని అప్పటినుండి పొలం ఖాళీగా ఉందని నీటి సౌకర్యం లేక ఖాళీగా ఉంచడం జరిగిందన్నారు. ఆ భూమి వారి ఆధీనంలోనే ఉందని దానిని ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2024వ సంవత్సరంలో మే నెలలో దేవస్థానం భూమిగా దానిని అమ్మేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు కొంతమంది చొరవ తీసుకొని ఆ భూమి దేవస్థానం చెందిన భూమిని అడ్డుకున్నారు. దేవస్థానం సంబంధించిన డాక్యుమెంట్లన్నీ తీసి చూడగా సర్వేనెంబర్ మారిందని గతంలో జరిగిన రీ సర్వే జరిగినప్పుడు మారిందన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన వారు సర్వే నెంబర్ తప్పు ఉందని ఈ విషయం సర్వే చేసి పాత రికార్డుల పరిశీలించి ఈ భూమి దేవస్థానం భూమి లేక ప్రైవేట్ వ్యక్తుల భూమి అని చూపించాలని బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ ను కోరామని అలాగే ఆర్డీవో గారిని కూడా కలవడం జరిగింది అన్నారు. అందరు కలిసి ఈ భూమిని సర్వే చేయడం జరిగిందని ఇంకా సర్వే జరిపిన భూమి కాగితాలు ఇంకా రాలేదన్నారు. నాలుగు రోజుల క్రితం ఆ భూమిని చదును చేసి లేఅవుట్ వేసేందుకు ప్రయత్నించారని హద్దులు చూపించారని ఆ విషయం తెలుసుకున్న అధికారులు ఆపడం జరిగిందన్నారు. ఆక్రమించిన వారిపై బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ భూమి తాసిల్దార్ పరిశీలించి ఈ భూమి వివాదాస్పదంగా ఉంది దీనిలోకి ఎవరు దిగరాదని తెలపడం జరిగిందన్నారు. ఈ భూమికి సంబంధించిన పత్రాలు అన్నీ కలిపి ఆర్డీఓ కోర్టులో వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇనుకుర్తిలో దేవస్థానం భూమి 19 ఎకరాల పైన ఉందని ఆ భూమి కూడా కోర్టు ద్వారా దేవస్థానం కు వచ్చిందన్నారు. చిట్టేపల్లిలో దేవస్థానం భూమి ఉందని ఆ భూమికి లీజు ఇవ్వకపోతే ఆ భూమిని కూడా స్వాధీన పరుచుకునేందుకు ఆర్డీవో కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. దేవస్థానం ఆస్తులన్నీ పరిరక్షించేందుకు కృషి చేస్తున్నానని, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, పూర్తి సహాయ సహకారం అందిస్తుందని ఎక్కడైనా దేవస్థానం భూములు ఉంటే పరిరక్షించాలని తెలపడం జరిగిందన్నారు. జొన్నవాడ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అదేవిధంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. గత సంవత్సరం నవరాత్రులకు, ఈ సంవత్సరం



నవరాత్రులకు ప్రత్యేక అలంకరణలు, విద్యుత్ దీపాలం కాలంలో, ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. వేమిరెడ్డి దంపతుల సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేవస్థానం భూములు పరిరక్షించేందుకు సహాయసహారాలు అందించాలని అందరిని కోరామని దేవస్థాన భూముల రక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేవీ నవరాత్రుల ఆలయంలో జరిగే ఉత్సవాలు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరువూరు అశోక్ రెడ్డి, చచ్చిపోతు సభ్యుడు శివకృష్ణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఎం.పీ.పీ శెట్టి నీలవేణి పై సొంత పార్టీ నాయకులే కుట్రలు.

అవిశ్వాస తీర్మానంపెట్టేందుకు ప్రయత్నాలు.

**అంతగిరి మండలం. సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలవైయస్సార్ పార్టీ లోరాజకీయ రగడ మొదలైంది సొంత వైయస్సార్ పార్టీ నాయకులే కుట్రలు పన్ని వైయస్సార్ పార్టీకి చెందిన అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ ఎం.పి.పీని అవిశ్వాసం తీర్మానం పెట్టి గద్దె దించేందుకు కొందరు నాయకులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గా ఉన్నశెట్టి నీలవేణి అనంతగిరి ఎం.పి.టీ.సీగా వైయస్సార్ పార్టీ నుండి పోటీ చేసిగెలుపొంది పూర్తి మెజార్టీతో అధ్యక్షురాలుగా ఎన్నికై పరిపాలనపరంగా అటు అధికారులు ఇటు పార్టీ ఎం.పీటీ.సీ.లు ప్రజలతో మమేకమై ప్రజలతో కలిసిమెలిసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాలుగు సంవత్సరాలు అద్భుతమైన పాలన అందించారనేసమాచారం ఉంది. అయితే ఈ మధ్యకాలంలో సొంత పార్టీ నాయకులే కుట్రలు పని శెట్టి నీలవేణిని ఎలాగైనా గద్దెదింపాలనే ఉద్దేశంతో కొంతమంది పార్టీ ఎం.పీటీ.సీలు కుమ్మక్కై అవిశ్వాస తీర్మానానికి చర్యలు చేపట్టాలని కోరుతూ అల్లూరి సీతారామరాజుజిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సొంత పార్టీ నాయకులే ఈ విధంగా ప్రవర్తించడం తెలుసుకున్నఅరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగమత్స్యలింగం ఎం.పి.టీ.సీలతీరుపై ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటే తగినలోపాలుపాలనపరమైన ఇబ్బందులు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ తగిన చర్యలకు సిఫార్సుచేస్తూ సదరుఎం.పి.టీ.సీలకు నోటీసులు పంపించి నోటీసుల ద్వారా వివరణ కోరి అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఇది తీర్మానం యొక్క ముఖ్య ఉద్దేశం అయితే ఇప్పటికే కొంతమంది ఎం.పి.టీ.సీ సభ్యులు ఒక అజ్ఞాతి వ్యక్తి ఆధీనంలో ఉన్నట్లు సమాచారం ఆ అజ్ఞాతవ్యక్తి ఎవరో వ్యక్తి యొక్క వివరాలు బయటకు రావాల్సి ఉంది.ఏదేమైనాప్పటికీ వైయస్సార్ పార్టీ ఎం.పి.టీ.సీలు ఆ అజ్ఞాత వ్యక్తికి సహకరిస్తున్నట్లు సమాచారం ఒకవేళ అవిశ్వాస తీర్మానం జరిగితే ఎం.పి.పీ బలనిరూపణ చేసుకోవాల్సి



ఉంటుంది. ఎం.పీ.పీ పదవీకాలం ఒక సంవత్సరం మాత్రమే ఉంది. ఏదేమైనా పార్టీ పరువు బజారుపాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఎమ్మెల్యే తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం పూర్తివాస్తవాలు తెలియవలసి ఉంది.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో సైకిల్ కొనుగోలు చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

డబుల్ ఇంజన్ సర్కార్ దసరా కానుకగా దేశ ప్రజలకు సూపర్ జిఎస్టి భారీ తగ్గింపుతో సూపర్ సేవింగ్స్

3000 రూపాయల విలువగల సైకిల్ 700 రూపాయలు తగ్గి 2,300 రూపాయలకు కొనుగోలు చేసిన ఎమ్మెల్యే

**గుంతకల్లు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వరంలో పట్టణ ప్రధాన మార్గంలో ర్యాలీ చేస్తూ తగ్గిన జిఎస్టి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన షాపు షాపుకు తిరిగి తగ్గిన జిఎస్టి వల్ల దుకాణ దారులకు, వినియోగదారు లకు కలిగిన ప్రయోజనాలను వివరించి, వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి తగ్గిన జిఎస్టి వల్ల నెలకు సుమారు 15 వేల రూపాయలు ఆదా అవుతుంది.ముఖ్యంగా బియ్యం, గోధుమలు,పాలు వంటి 90 రకాల నిత్యవసర సరుకులను 0% శాతం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చామని, రైతులకు వ్యవసాయ రంగం లోని వారికి వ్యవసాయ యంత్రాలపై 12 శాతం నుండి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించారు. దీనిద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగు పరిచే ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. రోజువారి నిత్యవసరాలు 18 12 శాతం నుండి ఐదు శాతానికి,ఆరోగ్యం జీవిత బీమా స్కీములకు 18 శాతం నుండి సున్నా శాతానికి జీఎస్టీ కూటమి ప్రభుత్వం తగ్గించిం ది.చిరు వ్యాపారులకు, ఎంఎస్ఎమ్ఈలకు తగ్గిన జిఎస్టి వల్ల వ్యాపారాలు అమ్మకాలు పెరుగుతాయి. రెండు స్లాబుల జిఎస్టి తో వ్యాపార, ఐటి ఉద్యోగులకు జీఎస్టీ తగ్గింపుతో ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ వల్ల సులభమైన పన్ను విధానం అమలు



అవుతుంది.పేద మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ఒక వరం అని అన్నారు.తగ్గిన జీఎస్టీ ధరలు అందరికీ తెలిసేలా దుకాణదారులు ధరల పట్టికను షాపు ముందు ఉంచి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా దుకాణం నిర్వాహ కులు చిరు వ్యాపారులు పండగ సమయంలో తగ్గిన జీఎస్టీ వల్ల అమ్మకాలు పెరిగి వ్యాపార, మంచి లాభాలు వస్తాయని సంతోషాన్ని వ్యక్తపరిచారు.గతంలో 1000 రూపాయలతో వస్తువులను కొంటె 250 రూపాయలు జీఎస్టీ కట్టవలసి వచ్చేది, కానీ ఇప్పుడు సున్నా నుండి 50 రూపాయలు మాత్రమే జీఎస్టీ పడుతుందని అన్నారు.ఇది మంచి ప్రభుత్వం ప్రజలకి మంచి చేసే ప్రభుత్వం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామని వ్యాపా రులో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్అధ్యక్షులు గుణశేఖర్,రామన్న చౌదరి, మార్కెఫెడ్ డైరెక్టర్ కేసీ హరి, పత్తి హిమబిందు,సెక్రెటరీ ఫజిల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, కౌన్సిలర్ నాగరత్న,తలారి మస్తానప్ప, కౌన్సిలర్లు అరుణ,మెహర్ నిషా,రవీంద్ర కుమార్,వై సుధాకర్, మునయ్య,తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు టిడిపి ఇన్చార్జిలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం





**వరికుంటపాడు అక్టోబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** వరికుంటపాడు మండలంలోని రామాపురం కాకోలు వారి పల్లి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం.ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ బిషఫ్ ఓబులాపురం దేవప్రసన్న మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఓబులాపురం దేవానంద్ రెడ్డి కొంతమంది తెలుగుదేశం పార్టీ అభిమానులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఓబులాపురం దేవానంద్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎమ్మిగనూరు గ్రామీణ సీఐ చిరంజీవి





**ఎమ్మిగనూర్ ప్రజా జ్యోతి (అక్టోబర్ 01):** గ్రామీణ నూతన సీఐగా ఎస్.చిరంజీవి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన మధుసూదన రావు డీఎస్పీగా ప్రమోషన్పై వెళ్లారు. ఆయన స్థానంలో చిరంజీవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. సీఐకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సైనికులకు వైద్య సదుపాయాల కోసం యజ్ఞ హాస్పిటల్‌లో చర్చలు



**బాపట్ల అక్టోబర్ 1(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల యజ్ఞ హాస్పిటల్‌ను మాజీ సైనికుల బృందంతో కలిసి సందర్శించారు. మాజీ సైనికులు, వారి కుటుంబాలకు అత్యాధునిక వైద్య సేవలు అందేలా డిఫెన్స్ ఎంపానల్మెంట్‌లో చేరాలని హాస్పిటల్ అధినేత డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్‌కు విజ్ఞప్తి పత్రం అందజేశారు.డాక్టర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి పత్రాలను పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, ఇతర మాజీ సైనిక నాయకులు పాల్గొన్నారు.

## గొంగటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..



**వింజమూరు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు మండల కేంద్రంలోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ నందు నందు మండల కన్వీనర్ గొంగటి రఘునాథ రెడ్డి గారి కుమార్తె చిఎఎలఎఎసౌ. శాంతి గంధపు నలుగు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరై నవవధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి గారు, పలువురు కూటమి నాయకులు, బందుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దండభాడు గ్రామంలో అందజేసినఎగువశోభ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్యామ్.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి దండబాడు గ్రామంలో బుధవారం నాడు పింఛన్ కార్యక్రమంలో పాల్గొని దండభాడు గ్రామ పింఛన్ దారులకు ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు రమేష్. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు అందజేయడం వితంతువులను వికలాంగులను. వృద్ధులను ఆదుకోవడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఈలక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకెళ్తూ అభివృద్ధి బాటలో ప్రజలు పయనించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పాలన సాగిస్తున్నారని అధ్యక్షుడు శ్యామ్ సూచించారు.

# బద్వేలు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం

**బద్వేల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ రాచపూడి నాగభూషణం ప్రైవేట్ ఐ.టీ.ఐ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి 2025 విద్యా సంవత్సరానికి అనుమతి లభించిందని పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయికృష్ణ తెలిపారు.అందుకు ఆయన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని బద్వేలు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాయలసీమలోనే ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, సోలార్ టెక్నీషియన్, ఏసీ మరియు రిఫ్రిజిరేషన్ మెకానిక్, సానిటరీ హెల్త్ ఇన్స్పెక్టర్ కోర్స్, చైల్డ్ హుడ్ ఎడ్యుకేటర్, పిట్టర్, సెల్ ఫోన్ మెకానిక్ యాప్ టెస్టర్ లాంటి తొమ్మిది రకాల కోర్సులను అందిస్తున్న ఏకైక కళాశాల ఇదేనని ఆయన అన్నారు. బద్వేలు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు తక్కువ కర్చు తో ఐ.టీ.ఐ విద్యను శ్రీ రాచపూడి నాగభూషణం ప్రైవేట్ ఐ.టీ.ఐ కళాశాల అందిస్తుందని ఆయన తెలిపారు. ఫీజ్ రీయ బర్స్మెంట్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత విద్యను అందజేస్తామని, ఫీజ్ రీయ బర్స్మెంట్ రాని వాళ్ళకు కేవలం పది వేల రూపాయలకు మాత్రమే విద్య నందించబడునని ఆయన అన్నారు. అడ్మిషన్లు జరుగుచున్నవని ఈ నెల 13 అడ్మిషన్లకు చివరి తేదీ అని ఆయన తెలిపారు. వివరాలకు




9440261908. 9052296088 ఈ నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగ..

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 1( ప్రజా జ్యోతి)** – పెన్షన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారు...! – బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి గార్లకు ధన్యవాదాలు...! – 4,5,7,8,9,10,13,18 వ వార్డులో పింఛన్ల పంపిణీ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ...! ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగరోజు అని, పింఛన్ల పంపిణీతో సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారన్నారు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి బుచ్చిరెడ్డి పాళెం 4 ,5,7,8,9,10,13,18 వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీఖున రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ పండుగ రోజుగా అభివర్ణించారు . ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితమైన వికలాంగులకు రూ.15వేలు అందిస్తున్నామని చెప్పారు. పింఛను పొందుతున్న లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని, భారతదేశంలో ఎక్కడా కూడా ఇంత పెద్దమొత్తం చెల్లించట్లేదని చెప్పారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల హామీలను



అమలుచేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారితో పాటు మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ , వైస్ చైర్మన్లు ఎరటపల్లి శివకుమార్ రెడ్డి , పటాన్ నస్రీన్ , కౌన్సిలర్లు బెలూ మల్లారెడ్డి , రాచూరి సత్యం , పుట్టా లక్ష్మీకాంతమ్మ , టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు , టిడిపి నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు , సుభాన్ , పర్వీన్ , పటాన్ మహబూబ్ బాషా , దొడ్ల కోదండరామిరెడ్డి , ఇప్పిగుంట సుధాకర్ రెడ్డి, సుమన్ , తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ మోదిన్ కుటుంబానికి డాక్టర్ ప్రణీత్ ఆర్థిక సాయం...!



**ఆత్మకూరు, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డుకు చెందిన షేక్ సుల్తాన్ మోదిన్ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో వికలాంగురాలైన తల్లి, మతిస్థిమితం లేని భార్య పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ ప్రణీత్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. వార్డుకు చెందిన కుమరగిరి రమణమ్మ మోదిన్ కుటుంబసభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే సమాచారాన్ని తెలపడంతో స్పందించిన ఆయన రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, ట్రస్టు ద్వారా వీలైనంత సహాయం అందిస్తామని డాక్టర్ ప్రణీత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**ఆత్మకూరు, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.

## ఘనంగా బీజేపీ నాయకులు గురు రాజ్ దేశాయ్ పుట్టినరోజు వేడుకలు

సేవా దృక్పథంతో మంచి మనసున్న నాయకుడికి భారీ ఎత్తున గజమాలతో శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు ప్రజలు



**నందవరం మండలం ప్రజా జ్యోతి (అక్టోబర్01):** భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ సంకల్ప్ కర్నూల్ జిల్లా కో కన్వీనర్ ఎమ్మిగనూరు, మంత్రాలయం ఇంచార్జ్ దేశాయ్ గురురాజారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దేశాయ్ నెట్వర్క్ కార్యాలయంలో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు,కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యదర్శి దయ సాగర్,19 వార్డు ఇంచార్జ్,భాస్కర్ శిల్పి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలా నారాయణ,గాజులు సురేంద్ర,ఖాసీం నాయుడు,లోకేష్,నాగలదిన్నె భీమేష్,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,దేశాయి యూత్ సభ్యులు కాసీం,తోట పాండు,కె.శివ,మైనారిటీ నాయకులు అబ్దుల్లా,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 1** ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణం నందు వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ క్రిమి సంహారిక మందులు, తదితర వ్యవసాయ ఉత్పత్తులపైన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి అనిత, ఏవో వరహరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త వద్ది బాలుడు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు,ప్రొద్దుటూరు మండలం మరియు రాజుపాలెం మండలం రైతులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## దండభాడు గ్రామంలో అందజేసినఎగువశోభ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్యామ్.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి దండబాడు గ్రామంలో బుధవారం నాడు పింఛన్ కార్యక్రమంలో పాల్గొని దండభాడు గ్రామ పింఛన్ దారులకు ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు రమేష్. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు అందజేయడం వితంతువులను వికలాంగులను. వృద్ధులను ఆదుకోవడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఈలక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకెళ్తూ అభివృద్ధి బాటలో ప్రజలు పయనించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పాలన సాగిస్తున్నారని అధ్యక్షుడు శ్యామ్ సూచించారు.

## దండభాడు గ్రామంలో అందజేసినఎగువశోభ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్యామ్.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి దండబాడు గ్రామంలో బుధవారం నాడు పింఛన్ కార్యక్రమంలో పాల్గొని దండభాడు గ్రామ పింఛన్ దారులకు ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు రమేష్. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు అందజేయడం వితంతువులను వికలాంగులను. వృద్ధులను ఆదుకోవడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఈలక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకెళ్తూ అభివృద్ధి బాటలో ప్రజలు పయనించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పాలన సాగిస్తున్నారని అధ్యక్షుడు శ్యామ్ సూచించారు.



## సంక్షేమ పాలనకు నిదర్శనం కూటమి ప్రభుత్వం

– లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా చర్యలు

– టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** ఇటు సంక్షేమాన్ని అటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలిచిందని టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు , మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు.పొందూరు మండల కేంద్రంలో మేధర వీధి ,రాంభజన వీధులతో పాటు పలు వీధిలలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్కసారిగా పెంచిన ఫించన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో మేలు చేకూర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,భాస్కర రావు ,కూటమి నాయకులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి..

సిఐ వెంకట్రావు



**సీతారామపురం అక్టోబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎన్.వెంకటరావు అన్నారు. బుధవారం సీతారామపురం మండలం సంజీవరెడ్డినగర్ లో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ వస్తే ఓటీపీలు షేర్ చేయకూడదన్నారు. గ్రామాల్లో నిషేధిత మాదకద్రవ్యాల అమ్మకాలు, కొనుగోలు జరిపితే సమాచారం అందించాలని కోరారు. అలాగే హైవే రోడ్డు పక్కన ఉన్న గ్రామంలోని ప్రజలు గేదెలు రోడ్డు మీదకు వెళ్లకుండా వాటిని సురక్షితంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై ఇంద్రాసేనరెడ్డి, కానిస్టేబుల్ ఎస్దాని, ప్రవీణ్ విజయ్, టీడీపి సీనియర్ నేత తురక వెంకటేశ్వర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ అధ్యక్షుడు రైతులకు సూపర్ జీఎస్టీ గురించి అవగాహన కార్యక్రమం....



**సీతారాంపురం అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** సీతారాంపురం మండల కేంద్రంలోని మారం రెడ్డి పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి చెన్నారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు, రైతులకు సంబంధించిన యంత్ర పరికరాలు, విడిభాగాలు, డ్రిప్పు యంత్రాలు, డ్రోన్లు, ఆక్వా కల్చర్, బయో ఫెర్టిలైజర్స్ వాటికి మొదటగా 12% నుంచి 5% జీఎస్టీ తగ్గించడమైనది, ఏడు శాతం మిగులు రైతులు ఆదా చేసుకోగలరని సొసైటీ చైర్మన్ సోమన బోయిన రాజశేఖర్ రైతులకు సూచించారు, ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం రావడం ఒక వరం అన్నారు, అన్నదాత సుఖీభవ, పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000, రాష్ట్ర ప్రభుత్వం 14000 మొత్తం 20 వేల రూపాయలు ఒక సంవత్సరంలో రైతులకు లబ్ధి చేకూర్చుతుందని తెలియజేశారు, అంతేకాకుండా సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలు రైతులు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సొసైటీ సీఈఓ సంకతాల శ్రీనివాసులు తెలిపారు, సొసైటీ ద్వారా రైతులకు ప్రతి నెల యూరియా, జింకు, ఫాస్పేట్, తెప్పించి రైతులకు తక్కువ రేటుకి ఇవ్వటం జరుగుతుందని అన్నారు.

# అటవీ చెక్పోస్టు ఎత్తివేసి ప్రజల ప్రాణాలను కాపాడండి

**సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్. ఎస్ చంద్ర శేఖర్**



**బద్వేల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** రెవెన్యూ డివిజన్ పరిధిలోని బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం క్రాస్ రోడ్డులో ఉన్న అటవీ చెక్పోస్టును తక్షణమే ఎత్తివేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసు నందు ఆర్డిఓ చంద్రమోహన్ గారికి ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం క్రాస్ రోడ్డులో ఉన్న అటవీ చెక్పోస్ట్ ను ఎత్తివేసి ప్రజల ప్రాణాలు కాపాడి అటవీ చెక్ పోస్ట్ దగ్గర నుండి సిద్ధవటం వరకు రోడ్డు ఇరువైపులా తక్షణమే కంచెను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు అటవీ చెక్ పోస్ట్ ఉండటం వలన కడప తిరుపతి హాస్పిటలకు పోవాలంటే మైదుకూరు చిన్నతనం మీదుగా పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీంతో వయోభారమే కాకుండా ప్రజల ప్రాణాలు కూడా పోతున్నాయని రాత్రి తొమ్మిది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు ఆపివేయడంతో అట్లూరు, బద్వేల్, గోపవరం, ప్రాంతంలో ఉన్నటువంటి, నియోజకవర్గంలోని మిగతా మండలంలోని ప్రజలు తిరుపతికి హాస్పిటల్ కి వెళ్లాలంటే మైదుకూరు నుండి తిరుపతికి పోవాల్సిన పరిస్థితి ఉందని దీని ద్వారా ప్రజల ప్రాణాలు పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా కలివికోడి ముసుగులో నకిలీ పట్టాలు, భూములను సృష్టించుకుని కలిపి కోడి పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కలిగించలేని కలివికోడి ఈకలను కూడా గుర్తించలేని ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ లో ఏం జరుగుతుందో సమాధానం చెప్పాలని వారన్నారు మన పక్కన ఉన్నటువంటి ఒంగోలు జిల్లా (ప్రకాశం) కందుకూరి నియోజకవర్గంలోని మాలకొండ నుండి సింగరాయకొండ వరకు ఆ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో రోడ్డు ఇరువైపులా కంచి ఏర్పాటు చేసుకొని సిద్ధవటం కన్నా ఎక్కువగా ఉన్నఫారెస్ట్ కు రాకపోకలు కొనసాగుతున్నాయని అక్కడ లేని ఆంక్షలు కడప జిల్లా సిద్ధవట ఫారెస్టు ఎందుకని ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యమే కారణమని వారు ఎద్దేవా చేశారు తక్షణమే ఉన్నతాధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ రోడ్డుకు ఇరువైపులా కంచెను వేసి ప్రజల ప్రాణాలు ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. స్పందించిన ఆర్డిఓ: వెంటనే ఆర్డీవో చంద్రమోహన్ గారు డిస్టిక్ ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో సంప్రదించి రెవిన్యూ ఫారెస్ట్ అధికారులు ఇరువురు కూర్చుని కలెక్టర్ గారు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చెక్ పోస్ట్ ఎత్తేసే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య,బి అనిల్ ఏరియా కమిటీ సభ్యులు కే బాబు, ఎం విజయ రావు, జయరామరాజు, చంద్రపాల్, నారాయణ, మహబూబ్ బాషా, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా 'వాక్ ఫర్ బ్లడ్' కార్యక్రమం






**ప్రారంభించిన డీఎస్పీ శ్రీధర్**

**రక్తదానం ఒక పవిత్ర కార్యం**

**- డీఎస్పీ పి.శ్రీధర్**

**కావలి,అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** రక్తదానం ప్రాణాలను కాపాడడం అనేది ఒక పవిత్రకార్యం అని కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి పి. శ్రీధర్ పేర్కొన్నారు.బుధవారం కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానాన్ని ప్రోత్సాహంచే పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్తం కోసం నడక (వాక్ ఫర్ బ్లడ్) ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కావలి పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, భారతదేశంలో "రక్తమార్పిడి చికిత్స పిత" గా గుర్తించబడిన డాక్టర్ జయ గోపాల్ జోలీ జన్మదినాన్ని" జాతీయ రక్తదాన దినోత్సవం" గా 1975 వ సంవత్సరం నుండి నిర్వహించుకుంటున్నామని అన్నారు.రెడ్ క్రాస్ పతకాన్ని ఊపి డీఎస్పీ శ్రీధర్ 'రక్తం కోసం నడక ' కార్యక్రమం ప్రారంభించారు. బిపియస్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్ క్రాస్ భవనం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐయంఏ), రోటరీ క్లబ్,టీం సేవియర్స్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం, అభయం, జన విజ్ఞాన వేదిక,వాసవి వనితా క్లబ్,పవన్ కళ్యాణ్ అభిమాన సంఘము,శ్రీ లక్ష్మి ఇన్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,సంయుక్త సేవా సంస్థ, 10(ఏ)యన్ సిసి నావెల్ యూనిట్, భగత్ సింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు వారి సంస్థల బ్యానర్లు ప్రదర్శిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ర్యాలీ రెడ్ క్రాస్ భవనం చేరిన పిదప డాక్టర్ జయ గోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ ఏ.నళినిపద్మ,డాక్టర్ పామూరు శ్రీధర్,డాక్టర్ కె. మాధవరెడ్డి రక్తదాతలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఆరికట్ల మధుసూదనరావు, బెజవాడ ప్రసన్నకుమార్, ఓరుగంటి వెంకటేశ్వర్లు,కలికి శ్రీహరి రెడ్డి, మద్దుల నరసింహారావు, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ బాబూ డాక్టర్ సతీష్,డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ విజయభాస్కర్,డాక్టర్ హాలిమౌలాలి,రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్ రెడ్డి,టీం సేవియర్స్ ప్రణీత్,మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షులు రాజారావు,జన విజ్ఞాన వేదిక తోట వెంకటేశ్వర్లు,వాసవి వనితా క్లబ్ దుగ్గిశెట్టి హేమలత,గ్రీన్ హాండ్స్ గాయత్రి,పవన్ కళ్యాణ్ ఫాన్స్ అలా శ్రీనాథ్,ఋషికేష్,సంయుక్త సేవా సంస్థ సురేంద్ర,10(ఏ) నావెల్ యూనిట్ అధికారి కొండారెడ్డి,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ నియామకాల ద్వారా సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు..





**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** – గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క ఉపాధ్యాయ నియామకం జరగలేదు. – 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబు గారిదే...! – పవిత్ర ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడండి...! – ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే కాక, ఉపాధ్యాయ నియామకాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన సీఎంకు ధన్యవాదాలు...! – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు యిచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే నెరవేర్చి చంద్రబాబు నాయుడు గారు మాట నిలబెట్టుకున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గారితో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాలకే , కూటమి ప్రభుత్వాలకు దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీచేయలేదన్నారు. పై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ గారు అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు.



కార్పొరేట్ విద్యా రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచుతూనే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గార్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియ చేశారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్. విజయాల పండుగగా భావించే ఈ దసరా ప్రతి ఇంటికి సుఖసంతోషాలు, శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు. దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, దేవాలయాలు, ఉత్సవ ప్రదేశాలు, ముఖ్య కేంద్రాల్లో డ్రోన్‌లతో పర్యవేక్షణ జరుగుతోందని ఎస్పీ తెలియజేసేరు.

## ఉదయగిరి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు ...

**మన్నేటి వెంకటరెడ్డి (మన ఫౌండేషన్ అధినేత)**



**ఉదయగిరి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని ఇంటిల్లిపాది ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవి తాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుం టున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి చర్యలు

**కలెక్టర్ వినోద్ కుమార్**



**బాపట్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సీ మౌత్ వద్ద సమస్యలను పరిశీలించి సానుకూల పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల జీవన విధానానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని, అవసరమైన సర్వేలు చేపట్టి సమస్యలను తీరుస్తామని తెలిపారు. లేనిపోని అపోహలను నమ్మవద్దని ఆయన మత్స్యకారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ మాట్లాడుతూ, మత్స్యకారుల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, సముద్ర తీర ప్రాంతాల్లో ప్రత్యేక పహారా చర్యలు చేపట్టామని తెలిపారు. మత్స్యకారులు భయపడకుండా తమ వృత్తిని సాగించవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీవో పీ.గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు తండ్యాంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు మండలం తండ్యాం పంచాయతీలో ఈ నెల 3 వ తేదీ శుక్రవారం నాడు బారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ ప్రతినిధి కిలారి భాస్కర రావు,రామ్ మందిరం కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసే ఈ నారాయణ సేవ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా పురోహితులు బి.వి.ఎస్ శర్మ వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు ఘనంగా జరుగుతున్నాయి. 4 వ తేదీ శనివారం నాడు మేళా తాళాలు ,నృత్య ప్రదర్శనలతో ,భారీ బాణ సంచాలతో అమ్మవారు నిమజ్జోత్సవం వైభవంగా జరుగుతుందని వారు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## బాపట్లలో ఎన్టీఆర్ భద్రతా భరోసా పెన్షన్లు పంపిణీ

**పాల్గొన్న కమిషనర్ జీ రఘునాథరెడ్డి**




**బాపట్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఎన్టీఆర్ భద్రతా భరోసా పెన్షన్లను సిబ్బంది ద్వారా ముమ్మరంగా పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు 28, 29వ వార్డుల కొత్రావారి వీధి మరియు బెస్తపాలెం ప్రాంతాలలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కమిషనర్ సిబ్బందికి లబ్ధిదారులకి 100 పర్సెంట్ పింఛన్లు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమం సక్రమంగా, శాంతిపూర్వకంగా పూర్తయిందని వివరించారు.


విజయ దశమి మరియు గాంధీ జయంతి
శుభాకాంక్షలు
ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో
రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తున్న వేళ...
ప్రజలు సుఖ సంతోషాలతో దసరా పండుగను,
అదేవిధంగా శాంతి, అహింసా, సత్యం వంటి
సిద్ధాంతాలను అనుసరించి
భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన
మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా
ఈ రెండు పండుగలను కేశవదాసుపురం గ్రామ ప్రజలు
ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరుకొంటూ
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికార యంత్రాంగానికి
గౌ॥ శ్రీ కూన రవికుమార్ - ప్రమీల దంపతులు
ఆమదాలవలస నియోజకవర్గం
శాసనసభ్యులు, రాష్ట్ర పి.యు.సి చైర్మన్
విజయ దశమి
మరియు
గాంధీ జయంతి
శుభాకాంక్షలు
మొకర నూకరాజు
తెలుగుదేశం పార్టీ నాయకులు
కేశవదాసుపురం గ్రామం, పొందూరు మండలం


విజయ దశమి మరియు గాంధీ జయంతి
శుభాకాంక్షలు
చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం,
రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం
విజయదశమి పండుగ. శాంతియుత
పోరాట మార్గాన్ని ఆచరణలో చూపించి
భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన
మహాత్మాగాంధీ చిరస్మరణీయులు.
సత్యం, అహింస సిద్ధాంతాలను
అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శదాయకం.
పంచాయతీ గ్రామ ప్రజలందరికీ
ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులకు
అధికార యంత్రాంగానికి
గౌ॥ శ్రీ కూన రవికుమార్ - ప్రమీల దంపతులు
ఆమదాలవలస నియోజకవర్గం
శాసనసభ్యులు, రాష్ట్ర పి.యు.సి చైర్మన్
విజయ దశమి
మరియు
గాంధీ జయంతి
శుభాకాంక్షలు
పైడి రామ్‌ప్రసాద్
కింతలి గ్రామ సర్పంచ్ మరియు డాక్యుమెంట్ రైటర్ల జిల్లా అధ్యక్షులు,
పొందూరు మండలం


గాంధీ జయంతి
శుభాకాంక్షలు
అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను
తరిమికొట్టిన సమరయోధుడు ...
ఎల్లప్పుడూ సత్యం, అహింసా అనే సిద్ధాంతాలను
అనుసరించి సార్వభౌమ దేశం కోసం పోరాడటానికి
భారతీయులను ఒకచోటుకు చేర్చి
భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి..
యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత...
జాతిపిత మహాత్మా గాంధీ.
ప్రజలకు, వైద్య అధికారులకు, అధికార యంత్రాంగానికి,
ప్రజా ప్రతినిధులకు
గాంధీ జయంతి
శుభాకాంక్షలు
డా॥ పి.శివ శంకర్
మెడికల్ ఆఫీసర్
కింతలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం
పొందూరు


గాంధీ జయంతి
శుభాకాంక్షలు
సత్యాగ్రహమే ఆయుధంగా
అహింసా మార్గంలో పోరాడి
కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా,
స్వాతంత్ర్యాన్ని అందించిన మహానీయుడు
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా
ప్రజలకు ,ప్రజాప్రతినిధులకు , అధికార యంత్రాంగానికి
గాంధీ జయంతి శుభాకాంక్షలు
గాంధీ జయంతి
శుభాకాంక్షలు
సిహెచ్. మధుసూదన రావు
ప్రిన్సిపాల్
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
పొందూరు













Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com